

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 101 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 17 ఆగస్టు 2025 | వెల : 4/-



# 20 నెలలు.. 20వేల కోట్లు

ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అప్పులు చేస్తున్నారని గగ్గోలు

మనదేశంలో ప్రతి రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాల మధ్య నిత్యం ఇలాంటి గోల జరుగుతూనే ఉంటుంది.

అప్పుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఆగమవుతుందనే పిలాసఫీ ఆయన నోటి వెంట నుంచి వస్తోంది

సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ కేటీఆర్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అనవసరంగా అప్పులు చేస్తుందనే మాట వినిపిస్తోంది.

హైదరాబాద్

అధికారంలో ఉన్న పార్టీ అభివృద్ధి చేస్తున్నామని చెబుతుంది. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అప్పులు చేస్తున్నారని గగ్గోలు పెడుతుంది. మనదేశంలో ప్రతి రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాల మధ్య నిత్యం ఇలాంటి గోల జరుగుతూనే ఉంటుంది. దీనికి తెలంగాణ రాష్ట్రం మినహాయింపు కాదు. తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు అప్పులు చేసింది. ఆ అప్పుల మొత్తాన్ని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఖర్చు చేసినట్టు అప్పట్లో కేటీఆర్ సెలవిచ్చారు. ఆస్తుల కల్పన కోసమే తాము అప్పులు చేస్తున్నట్టు కేటీఆర్ వ్యాఖ్యానించారు. కానీ ఇప్పుడు కేటీఆర్ ప్రతిపక్ష పార్టీలోకి మారిపోవడంతో.. అకస్మాత్తుగా ఆయనకు అప్పులు అంటే ఒక బ్రహ్మ పదార్థం లాగా కనిపిస్తోంది. అప్పులు చేయకూడదని.. అప్పుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఆగమవుతుందనే పిలాసఫీ ఆయన నోటి వెంట నుంచి వస్తోంది. సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ కేటీఆర్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అనవసరంగా అప్పులు చేస్తుందనే మాట వినిపిస్తోంది.ఇక అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్ర సమితి చేసిన అప్పులపై తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసింది. అనేక సందర్భాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత రాష్ట్ర సమితి నాయకులు చేస్తున్న అప్పులపై వ్యతిరేక స్వరం వినిపించారు. నిండు శాసనసభలో భారత రాష్ట్ర సమితి నాయకులను విమర్శించారు. అయితే నాడు అప్పును తప్పు అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.. ఇప్పుడు అదే అప్పును తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నామని చెప్పడం విశేషం.. అంతేకాదు భారత రాష్ట్ర సమితి చేసిన అప్పులను తాము తీర్చుతున్నామంటూ వివరించడం గమనార్హం. అటు భారత రాష్ట్ర సమితి కూడా కాంగ్రెస్ పార్టీ - మిగతా3లో




## ఎన్నికల సంఘం ప్రెస్ మీట్

- రాహుల్‌గాంధీ ఆరోపణలకు సమాధానం ఇచ్చే ఛాన్స్..!
- ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నేషనల్ మీడియా సెంటర్‌లో ప్రెస్‌మీట్
- అదేవిధంగా తాజా రాజకీయ పరిణామాలపై కూడా ఈసీ బ్రీఫింగ్ ఇవ్వనుంది

# అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



- లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- చెరువులు, రిజర్వాయర్లు, కుంటల దగ్గర ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలి
- ఆ ప్రాంతాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలి
- ప్రజల వినతులపై తక్షణమే స్పందించాలి
- అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి
- ప్రధానంగా హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

హైదరాబాద్

తెలంగాణలో భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలిని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వర్ష ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ? బృందాలను తరలించాలని ముందుగా ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, చెరువులు, రిజర్వాయర్లు, కుంటల దగ్గర ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రజల వినతులపై తక్షణమే స్పందించాలన్నారు సీఎం రేవంత్. ఇదిలా ఉంచితే, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. దీనిలో భాగంగా భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. ఇక ఆదిలాబాద్, కొమురం భీం, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లా, వరంగల్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముంపు ముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు. “జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలి. నీటి విడుదలపై కలెక్టర్లు క్షేత్రస్థాయి సిబ్బందికి ముందస్తు సమాచారం ఇవ్వాలి. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలి. నగర, పురపాలక, గ్రామాల పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. వైద్యారోగ్య శాఖ - మిగతా3లో



## వాజపేయి నాయకత్వంలో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచిన భారత్

- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు
- వాజపేయి ఒకసారి 13 రోజులు.. మరోసారి 13 నెలలు,
- తర్వాత నాలుగున్నర సంవత్సరాలు ప్రధానమంత్రిగా పనిచేశారు
- ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచింది
- ఆర్థికంగా కూడా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన పాలన ఒక నిదర్శనం.



## బిహార్‌లో స్పెషల్ ఇంటెన్స్ రివిజన్..

- రాహుల్ గాంధీ ఓటు అధికార్ యాత్ర..!
- రాహుల్ 16 రోజుల పాటు 24 జిల్లాల్లోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటన
- రూ.1,300 కిలోమీటర్ల పొడవైన 16 రోజుల ప్రయాణం బీహార్‌లోని దాదాపు 25 జిల్లాల గుండా సాగనున్నది.

## ట్రంప్- పుతిన్ ప్రయత్నాలు భేష్..

- ‘అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధినేత పుతిన్ ల మధ్య అలాస్కాలో జరిగిన సమావేశాన్ని స్వాగతిస్తున్నాం
- శాంతి సాధన దిశగా వారి ప్రయత్నాలు ఎంతో ప్రశంసనీయం
- ఈ భేటీలో సాధించిన పురోగతిని అభినందిస్తున్నాం
- చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే సమస్య పరిష్కారానికి ముందుకెళ్లాలి



## పోలవరం కాఫర్ డ్యామ్.. రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా?

- కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు “పోలవరంను.. కూలవరం” అనే దమ్ము ధైర్యం ఉందా..?
- తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు “పోలవరంను.. కూలవరం” అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు. - మిగతా3లో

# ట్రంప్- పుతిన్ ప్రయత్నాలు భేష్

**ఇంటర్నెట్ డెస్క్:** ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాల్లో భాగంగా అలాస్కా వేదికగా అమెరికా, రష్యా అధ్యక్షుల మధ్య జరిగిన సమావేశాన్ని భారత్ స్వాగతించింది. ఈ భేటీలో భాగంగా సాధించిన పురోగతిని అభినందిస్తున్నట్లు పేర్కొంది. భారత విదేశాంగశాఖ ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధినేత పుతిన్ ల మధ్య అలాస్కాలో జరిగిన సమావేశాన్ని స్వాగతిస్తున్నాం. శాంతి సాధన దిశగా వారి ప్రయత్నాలు ఎంతో ప్రశంసనీయం. ఈ భేటీలో సాధించిన పురోగతిని అభినందిస్తున్నాం. చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే సమస్య పరిష్కారానికి ముందుకెళ్లాలి. ఉక్రెయిన్ సంక్షోభానికి వీలైనంత త్వరగా తెరపడాలని ప్రపంచం కోరుకుంటోంది" అని విదేశాంగశాఖ తన ప్రకటనలో పేర్కొంది. ట్రంప్, పుతిన్‌లు భేటీ అయ్యేందుకు ముందుకు రావడాన్ని కూడా భారత్ ఇటీవల స్వాగతించిన విషయం తెలిసిందే. "ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలికేందుకు ఇదో అవకాశంగా భావిస్తున్నాం. ఇది యుద్ధాల కాలం కాదన్న ప్రధాని నరేంద్ర మోదీ సందేశానికి ఈ ప్రయత్నాలు దోహదం చేస్తాయి" అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ఓ




ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, అమెరికాలోని అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన కీలక భేటీ ముగిసింది. భారత కాలమాన ప్రకారం శుక్రవారం(ఆగస్టు 15వ తేదీ) అర్ధరాత్రి గం. 12.30 ని.లు దాటాకా ఇరువురి అధ్యక్షుల మధ్య దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ భేటీ.. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఎలాంటి ఒప్పందం కుదరకుండానే ముగిసిపోయింది వీరి భేటీపై ప్రపంచ దేశాలన్నీ ఉత్కంఠగా ఎదురుచూసినప్పటికీ అనుకున్న ఫలితం మాత్రం దక్కలేదు. అయితే, వీరి మధ్య మరో సమావేశం రష్యాలో జరగనుందని పుతిన్ చివరలో ట్విస్ట్ ఇచ్చారు. కీలక సమావేశం అనంతరం ఇద్దరు నేతలు భేటీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. సమావేశంలో అనేక విషయాలు చర్చకు వచ్చాయి. కానీ, యుద్ధానికి సంబంధించిన తుది ఒప్పందం మాత్రం కుదరలేదన్నారు. ఈ చర్చల్లో ఎంతో పురోగతి ఉందన్నారు. అయితే కొన్ని సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉందని వెల్లడించారు. చాలా అంశాలను ఇద్దరం అంగీకరించాం. అయితే, కొన్ని ఇంకా మిగిలే ఉన్నాయన్నారు. అన్ని విషయాలను పరిష్కరించుకొని అధికారికంగా అగ్రిమెంట్‌పై సంతకం చేసే వరకు ఒప్పందం కుదరనట్టే అవుతుంది. త్వరలో తాను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, యురోపియన్ యూనియన్ నేతలతో మాట్లాడతానని ట్రంప్ తెలిపారు. తాను మళ్లీ పుతిన్‌ను కలుస్తానని చెప్పుకొచ్చారు. మరొకవైపు ఒప్పందం చేసుకోవాలని జెలెన్‌స్కీకి సూచిస్తానని ట్రంప్ తెలిపారు. కానీ ఏం జరుగుతుందో తెలియదన్నారు. 'రష్యా చాలా శక్తిమంతమైన దేశం. పుతిన్-జెలెన్‌స్కీల సమావేశం జరుగుతుందని ఆశిస్తున్నా. అందులో నేను కూడా చేరే అవకాశం ఉందన్నారు ట్రంప్.

# ట్రంప్ నిర్ణయంపై డెమోక్రాటిక్ ప్యానల్ విమర్శ

**న్యూయార్క్ :** రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో అమెరికాలో రాజకీయ వేడి రాజుకుంది. భారత్‌పై 50 శాతం మేర భారీ సుంకాలు (టారిఫ్‌లు) విధించాలన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాన్ని... డెమొక్రాటిక్ పార్టీ విదేశీ వ్యవహారాల కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇలాంటి చర్యల వల్ల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను నిలువరించలేమని, ఉక్రెయిన్ పై పుతిన్ పై దాడిని ఆపలేమని స్పష్టం చేసింది."భారత్‌పై సుంకాలు విధించడం వల్ల పుతిన్ ఆగిపోరు. ట్రంప్ నిజంగా రష్యా దురాక్రమణను అడ్డుకోవాలని అనుకుంటే పుతిన్‌ను శిక్షించాలి. ఉక్రెయిన్‌కు అవసరమైన సైనిక సహాయాన్ని అందించాలి. మిగతావన్నీ కేవలం కంటితుడుపు చర్యలే అవుతాయి" అని హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీకి చెందిన డెమొక్రాటిక్ ప్యానెల్ ఘాటుగా వ్యాఖ్యానించింది.ఈ వ్యాఖ్యలు వెలువడటానికి ముందు, అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ భారత్‌కు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తే ద్వితీయ శ్రేణి సుంకాలను మరింత పెంచే అవకాశం ఉందని ఆయన బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. అలాస్కాలో ట్రంప్, పుతిన్‌ల మధ్య ముగిసిన చర్చలు ఫలించకపోతే తదుపరి చర్యలు తీవ్రంగా ఉండొచ్చని ఆయన అన్నారు."రష్యా చమురు కొంటున్నందుకు భారతీయులపై మేం ఇప్పటికే ద్వితీయ శ్రేణి సుంకాలను విధించాం. పరిస్థితులు అనుకూలంగా లేకపోతే, ఈ ఆంక్షలు లేదా సుంకాలను మరింత పెంచే అవకాశాలు ఉన్నాయి" అని బెస్సెంట్ వివరించారు.రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్నది చైనా కదా అని ప్రశ్నించగా...



"అధ్యక్షుడు ట్రంప్ తనకు అనుకూలంగా పరిస్థితులను మార్చుకోవడంలో దిట్ట. అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పుతిన్ ముందు ట్రంప్ ఉంచారు" అని బెస్సెంట్ పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో డెమొక్రాటిక్ ప్యానల్ కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

**డోనాల్డ్ ట్రంప్ తో ఉక్రెయిన్ అధ్యక్షుడు భేటీ**

ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా దౌత్యపరమైన ప్రయత్నాలు ఒక్కసారిగా వేగవంతమయ్యాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికాలోని అలాస్కాలో చర్చలు జరిపిన కొద్ది గంటలకే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక చర్యలకు ఉపక్రమించారు. ఈ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో ఆయన శనివారం ఫోన్‌లో సుదీర్ఘంగా మాట్లాడారు. అనంతరం, సోమవారం వాషింగ్టన్‌లో వ్యక్తిగతంగా సమావేశం కావాలని జెలెన్‌స్కీని ఆహ్వానించారు. ఈ భేటీలో యుద్ధ నివారణ, హింసకు ముగింపు పలికే అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు.ఈ విషయాన్ని జెలెన్‌స్కీ స్వయంగా సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సుదీర్ఘంగా, ఫలప్రదంగా చర్చలు జరిపాం. శాంతిని నెలకొల్పేందుకు గరిష్ఠ స్థాయిలో కృషి చేయడానికి ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని పునరుద్ఘాటించాం. రష్యా నేతతో జరిగిన సమావేశం, చర్చకు వచ్చిన ప్రధాన అంశాలను ట్రంప్ నాకు వివరించారు" అని జెలెన్‌స్కీ తెలిపారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో అమెరికా సానుకూల ప్రభావం చూపడం చాలా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, అమెరికా, రష్యా, ఉక్రెయిన్ మధ్య త్రైపాక్షిక సమావేశం నిర్వహించాలన్న ట్రంప్ ప్రతిపాదనకు తాము మద్దతు ఇస్తున్నట్లు జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. కీలకమైన సమస్యలను నేతల స్థాయిలో చర్చించడం ద్వారానే పరిష్కరించగలమని, అందుకు ఈ ఫార్మాట్ సరైనదని ఉక్రెయిన్ భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. "సోమవారం వాషింగ్టన్‌లో ట్రంప్‌తో భేటీ అయి అన్ని వివరాలపై చర్చిస్తాను. ఈ ఆహ్వానానికి నేను కృతజ్ఞుడను" అని ఆయన తన పోస్టులో రాసుకొచ్చారు.మరోవైపు, అలాస్కాలో పుతిన్‌తో జరిగిన ట్రంప్ సమావేశంలో చర్చలు ముందుకు సాగినప్పటికీ, ఎలాంటి కచ్చితమైన ఒప్పందం కుదరలేదని వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి. చర్చల అనంతరం పుతిన్ మాట్లాడుతూ, ఉక్రెయిన్‌పై ఇరు నేతల మధ్య ఒక అవగాహన కుదిరిందని పేర్కొన్నారు. అయితే, ట్రంప్ దీనిపై స్పందిస్తూ, "ఒక ఒప్పందం కుదిరే వరకు ఎలాంటి అంగీకారం లేదు" అని స్పష్టం చేశారు. సంక్షోభానికి మూలకారణాలను తొలగిస్తేనే శాంతి సాధ్యమని పుతిన్ అన్నారు. దాదాపు దశాబ్దం తర్వాత ఒక రష్యా అధ్యక్షుడు అమెరికాలో పర్యటించడం ఇదే తొలిసారి.

# మీకో, మీ మంత్రికో, మీ ఎమ్మెల్యేకో జరిగితే ఇలాగే చేస్తారా?

జమ్ము కశ్మీర్ కిష్తవాడ్ జిల్లా చోసితీ గ్రామంలో ఫ్లాష్‌ఫ్లడ్ సహాయక చర్యలు మూడో రోజుకి చేరాయి. ఇప్పటిదాకా 60 మంది మరణించగా.. గల్లంతైన 80 మంది కోసం(ఆ సంఖ్యే ఎక్కువే ఉండొచ్చని తెలుస్తోంది) గాలింపు కొనసాగుతోందని అధికారులు ప్రకటించారు. అదే సమయంలో స్థానికుల ఆగ్రహమూ తారాస్థాయికి చేరింది. అందుకు అక్కడి ప్రజాప్రతినిధులు తీరే కారణంగా తెలుస్తోంది. గురువారం మధ్యాహ్నం క్లౌడ్‌బరస్ట్ కారణంగా మెరుపు వరదలు చోసితీని ముంచెత్తాయి. బురద నుంచి శకలాలను తొలగిస్తున్న కొద్దీ.. మృతదేహాలు బయటపడుతూ వస్తున్నాయి. దీంతో గల్లంతైన వాళ్ల కుటుంబ సభ్యుల్లో ఆందోళన పెరిగిపోతోంది. ఈ క్రమంలో.. జమ్ము కశ్మీర్ ఒమర్ అబ్దుల్లా శనివారం ఆ ప్రాంతంలో పర్యటించగా.. స్థానికుడి నుంచి ఆయనకు నిలదీత ఎదురైంది. "పోలీసులు, సైన్యం మా వాళ్ల జాడ కోసం అహర్నిశలు ఇక్కడ కష్టపడుతున్నారు. మేమూ మాకు చేతనైన ప్రయత్నాలు చేస్తున్నాం. ఇక్కడ 20 జేసీబీలు ఉన్నాయి.కానీ, ఇందులో రెండే పని చేస్తున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు పదే పదే ఇక్కడికి వస్తున్నారు. ఫొటోలకు ఫోజులిస్తున్నారు. దీంతో సహాయక చర్యలు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. గత మూడురోజుల్లో ఇక్కడ రెండే రెండు పెద్ద బండరాళ్లను తొలగించారంటే పరిస్థితి అర్థం చేసుకోండి. మాకు కుటుంబాలు లేవా?. కనీసం మా వాళ్ల శవాలనైనా మాకు అప్పగించండి" అని ఎన్డీటీవీతో బాధితుడొకరు తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. సరిగ్గా అదే సమయంలో సీఎం ఒమర్ అబ్దుల్లా అటుగా వచ్చారు. ఏం జరిగిందో చెప్పమంటూ ఆ వ్యక్తిని ఆరా తీశారు. జరిగిందంతా చెప్పి.. కనీసం తమవాళ్ల మృతదేహాలనైనా అప్పగించాలని కోరాడా వ్యక్తి. జరుగుతోంది అదేనని.. ఘటన జరిగిన నాటి సహాయక





చర్యలు కొనసాగుతున్నాయని ఆ వ్యక్తికి సీఎం బదులిచ్చారు. ఈ క్రమంలో.. అతను మరోసారి తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. "సర్.. నేను చెప్పేది ఓసారి వినండి. నా కుటుంబం నుంచి 13 మంది జాడ లేకుండా పోయారు(తమ పిల్లల ఆచూకీ లేదంటూ పలువురు ఆ సమయంలో గట్టిగా రోదించారు). ఎమ్మెల్యేలు, మంత్రులు పది పదిసార్లు ఇక్కడికి వస్తున్నారు. జేసీబీలను ఆపేయించి ఫొటోలు దిగుతున్నారు. మేం నిస్సహాయంగా చూస్తూ ఉండిపోతున్నాం" అని వివరించాడు. విషాదంతో చాలా కుటుంబాలు బాధపడుతున్నాయని, అది తాను అర్థం చేసుకోగలనని సీఎం ఫరూక్ అబ్దుల్లా అన్నారు. దీంతో ఆ యువకుడు.. మీకో, మీ ఎమ్మెల్యేకో, మీ మంత్రికో జరిగితే ఇలాగే చేస్తారా?.. త్వరగతిన చర్యలు తీసుకుంటారు కదా అని నిలదీశాడా వ్యక్తి. దీంతో అధికారులను పిలిపించిన సీఎం ఫరూక్ అబ్దుల్లా.. సహాయక చర్యలు త్వరగతిన జరిగేలా చూడాలంటూ ఆదేశాలు జారీ చేశారు.

# ఉడుపిలో భక్తులు శ్రీకృష్ణాష్టమి వేడుకల కోసం నెల రోజులు వేచిచూడాల్సిందే.. ఎందుకంటే..!

ఉడుపిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రతి ఏటా ఘనంగా జరుగుతాయి. శ్రీకృష్ణ మఠం వారు నిర్వహించే ఈ వేడుకలను చూసేందుకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. అయితే ఈ ఏడాది ఉడుపిలో జన్మాష్టమి వేడుకలు నెల ఆలస్యంగా జరగనున్నాయి. సాధారణంగా దేశమంతటా కృష్ణాష్టమి వేడుకల కోసం చాంద్రమాన క్యాలెండర్‌ను అనుసరిస్తారు. కానీ ఉడుపిలో శ్రీకృష్ణ మఠం వారు మాత్రం సూర్యమాన క్యాలెండర్‌ను అనుసరిస్తూ వస్తున్నారు. సూర్యమాన క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 14న రోహిణీ నక్షత్రం అష్టిమి తిథితో కలువనుంది. శ్రీకృష్ణ మఠం వారు అదేరోజు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఆర్ఘ్య ప్రధానం లాంటి ప్రతీకాత్మక క్రతువులను మాత్రం ఇవాళ జరిపించారు. దాంతో ఇవాళ ఉడుపికి చేరుకున్న భక్తులు, పూలు అమ్ముకోవడం వచ్చిన వ్యాపారులు నిరుత్సాహానికి గురయ్యారు. వేడుకలు చూస్తామని వచ్చిన భక్తులు.. అసలైన వేడుకలు వచ్చే నెల 14న జరుగుతాయని తెలుసుకుని నిరుత్సాహానికి గురయ్యారు. పూల వ్యాపారులు అమ్ముడుపోని పూలతో దిగాలుగా కనిపించారు. అంటే వేడుకల వాయిదావల్ల కేవలం భక్తులే కాకుండా అక్కడి చిరు వ్యాపారులు కూడా ఆర్థికంగా నష్టపోవాల్సి వచ్చింది. అయితే వచ్చే నెల 14న జరిగే వేడుకలు తమ నష్టాన్ని పూడుస్తాయని వారు



ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల సంఘం ప్రెస్ మీట్




కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించనుంది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు దేశ రాజధాని ఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో ఈ ప్రెస్‌మీట్ జరగనుంది. ఎన్నికల సంఘం అధికార బీజేపీకి అనుకూలంగా ఓట్ల చోరీకి పాల్పడుతున్నదని ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఈసీ ప్రెస్ మీట్ నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్రెస్‌మీట్‌లో రాహుల్‌గాంధీ ఆరోపణలకు ఈసీ సమాధానం ఇచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా తాజా రాజకీయ పరిణామాలపై కూడా ఈసీ బ్రీఫింగ్ ఇవ్వనుంది. కాగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈసీ అక్కడ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటర్ల జాబితాను సవరించింది. దీనిపై కాంగ్రెస్ సహా విపక్షాలన్నీ విమర్శలు గుప్పిస్తున్నాయి. ఏ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల జరిగినా అక్కడ అధికార బీజేపీకి తోడ్పడేలా ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాల్లో అవకతవకలకు పాల్పడుతోందని ఆరోపిస్తున్నాయి. మహారాష్ట్ర, కర్ణాటక, హర్యానా ఎన్నికల సందర్భంగా కూడా ఈసీ ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడిందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. తాజాగా బీహార్లో కూడా అదే పనిచేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఈసీ ప్రెస్ మీట్ నిర్వహిస్తుండటం ఆసక్తికరంగా మారింది.

## బిహార్‌లో స్పెషల్ ఇంటెన్స్ రివిజన్



బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నేపథ్యంలో కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ నెల 17 నుంచి బిహార్‌లో ఓటు అధికార్ యాత్ర చేపట్టనున్నారు. రాహుల్ 16 రోజుల పాటు 24 జిల్లాల్లోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటన కొనసాగుతుందని ఎంపీ అఖిలేష్ సింగ్ తెలిపారు. ఈ మేరకు అన్ని సన్నాహాలను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. రూ.1,300 కిలోమీటర్ల పొడవైన 16 రోజుల ప్రయాణం బీహార్‌లోని దాదాపు 25 జిల్లాల గుండా సాగనున్నది. అఖిల భారత కూటమిలోని అన్ని పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు. బిహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్ సైతం రాహుల్‌తో కలిసి యాత్రలో పాల్గొంటారు. రాహుల్ గాంధీ దేశంలో ఓటును బలోపేతం చేయడానికి బయలుదేరారని కాంగ్రెస్ ఇన్‌చార్జి కృష్ణ తెలిపారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ఓటర్లను బలోపేతం చేయడానికి రాహుల్ గాంధీ ఓటర్ల హక్కుల యాత్రను చేపడుతున్నారు. ఆయన ప్రజా కోర్టుకు చేరుకుని, భారత రాజ్యాంగాన్ని బలోపేతం చేయాలంటే, ఇక్కడి ఓటర్లను బలోపేతం చేయాలని ప్రజలకు చెబుతారు. బీహార్‌లో ఓటర్ల జాబితాలో సవరణకు వ్యతిరేకంగా, ఓటర్ల చోరీకి వ్యతిరేకంగా పోరాటం ఒక ప్రజా ఉద్యమంగా మార్చడానికి యాత్ర జరుగుతోందని ఆయన అన్నారు. యాత్ర రోహ్తాస్ నుంచి మొదలై.. సెప్టెంబర్ ఒకటిన పాట్నాకు చేరుకుంటుందని వివరించారు.

## కోటి ఉద్యోగాలు.. పరిశ్రమలకు ఉచిత భూములు.. నితీష్ ఎన్నికల హామీలివే..



**పట్నా:** బీహార్‌లో ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం నితీష్ కుమార్ పలు ఎన్నికల హామీలను గుప్పించారు. తమ ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తుందన్నారు. 2020లో 'సాత్ నిశ్చయ్-2' కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర ఉపాధి మార్గాల ద్వారా ప్రభుత్వం ఇప్పటికే 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని సిఎం వివరించారు. సీఎం నితీష్ కుమార్ తన 'ఎక్స్' ఖాతాలో తమ ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను తెలియజేశారు. తమ ప్రభుత్వం కొత్త వ్యాపారాలకు ప్రోత్సాహకాలను అందిస్తుందని, బీహార్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే వ్యవస్థాపకులకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో కోటి మంది యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బీహార్‌లో పరిశ్రమలను ప్రోత్సహించేందుకు సీఎం నితీష్ కుమార్ చేసిన ప్రధాన హామీలివే..

**ప్రోత్సాహకాలు రెట్టింపు**

మూలధన సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, జీఎస్టీ రీయంబర్స్‌మెంట్ కోసం అందించిన మొత్తాన్ని రెట్టింపు చేయడం.

**పరిశ్రమలకు భూమి**

పరిశ్రమల స్థాపన కోసం ప్రతి జిల్లాలో భూమిని కేటాయించనున్నారు.

**ఉపాధికి ఉచిత భూమి**

అధికంగా ఉపాధిని కల్పించే పరిశ్రమలకు ఉచితంగా భూమి ఇవ్వనున్నారు.

**భూ వివాదాల పరిష్కారం**

పరిశ్రమల కోసం కేటాయించిన భూమికి సంబంధించిన ఏవైనా వివాదాలు వెంటనే పరిష్కరించనున్నారు.

**కాలపరిమితి ప్రయోజనాలు**

ఈ ప్రయోజనాలు రాబోయే ఆరు నెలల్లో పరిశ్రమలను స్థాపించే వ్యవస్థాపకులకు అందనున్నాయి.

# 3 పార్టీలకు పరీక్షే



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అన్ని పార్టీల మధ్య కాక రేపుతుంది. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా అన్ని పార్టీలు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటి నుంచే అస్త్ర శస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచి సత్తా చాటుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. ఉప ఎన్నికల్లో గెలిచి తమ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం చెక్కు చెదరలేదని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంది. అదే సమయంలో ప్రభుత్వంపై రెండేళ్లలోనే అసంతృప్తి పెరిగిందని, అందుకు ఉప ఎన్నికల్లో గెలిచి నిరూపించాలని బీఆర్ఎస్ పార్టీ తహతహలాడుతుంది. మరొకవైపు బీజేపీ కూడా తాము రేసులో ఉన్నామని, ఈ సారి అధికార పీఠం తమదేనని తేల్చి చెప్పేందుకు ఈ ఎన్నికను రెఫరెండంగా చూడాలని కమలనాథులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఇప్పటికే అభ్యర్థి విషయంలో స్పష్టత ఇచ్చింది. లోకల్స్ ను మాత్రమే అభ్యర్థిగా ఎంపిక చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగంగానే ప్రకటించారు. అంటే ఇతర నియోజకవర్గాలకు చెందిన నేతలు ఇక్కడ పోటీ చేయాలన్న ఆశలు పెట్టుకోవద్దని కూడా సున్నితంగా తెలిపినట్లయింది. అయితే గత ఎన్నికల్లో పోటీ చేసిన మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ తీవ్రంగానే ఢిల్లీలో తనకున్న లాబీయింగ్ తో ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అజారుద్దీన్ ను అభ్యర్థిగా ఎంపిక చేయడం స్థానిక రాష్ట్ర నాయకత్వానికి ఇష్టం లేనట్లు కనిపిస్తుంది. అజారుద్దీన్ ప్రజలకు అందుబాటులో ఉండే నేత కాదని, అందుకే ప్రత్యామ్నాయం వైపు హస్తం పార్టీ చూస్తున్నట్లు సమాచారం. మరి హైకమాండ్ నిర్ణయం ఎలా ఉంటుందన్నది చూడాలి.. మరొక వైపు బీఆర్ఎస్ పార్టీ ఖచ్చితంగా ఈ స్థానాన్ని సొంతం చేసుకోవాలని భావిస్తుంది. తమ సిట్టింగ్ స్థానం కావడంతో తిరిగి నిలుపుకుని కేసీఆర్ కు ఉన్న ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదని, అదే సమయంలో రేవంత్ సర్కార్ పై వ్యతిరేకత ప్రారంభమయిందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేతల్లోనూ, క్యాడర్ లోనూ జోష్ నింపాలంటే ఈ ఎన్నికలో గెలవడం ముఖ్యమని భావిస్తుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు కూడా ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో కీలక నేతలతో భేటీ అయ్యారు. కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి తదితరులతో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది. అయితే ఇద్దరు ముగ్గురు అభ్యర్థుల పేర్లను కేసీఆర్ పరిశీలిస్తున్నారని, సర్వేచేయించిన అనంతరం వారిలో ఒకరికి కేటాయిస్తారని అంటున్నారు. ఇక బీజేపీ కూడా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికపై నమ్మకం పెట్టుకుంది. ఇక్కడ తెలుగుదేశం పార్టీ ఓటుబ్యాంకుతో పాటు సినీ ప్రముఖులు ఎక్కువగా ఉండటం తమకు కలసి వచ్చే అంశంగా భావిస్తుంది. అయితే టీడీపీతో పొత్తుకు మాత్రం బీజేపీ సిద్ధపడటం లేదు. టీడీపీ, జనసేనల నుంచి లోపాయికారీ పొత్తును కుదుర్చుకుని బరిలోకి దిగి గెలవాలని బీజేపీ కూడా వ్యూహాలు రచిస్తుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టిక్కెట్ కోసం అనేక మంది నేతలు ప్రయత్నిస్తున్నారు. అయితే ఇది కూడా ఢిల్లీ స్థాయిలో తేలాల్సిన అంశం కావడంతో కొందరు కేంద్రమంత్రులు బండి సంజయ్ ద్వారా, మరికొందరు కిషన్ రెడ్డి ద్వారా, ఇంకొందరు రాజ్యసభ్యుడు కె.లక్ష్మణ్ ద్వారా లాబీయింగ్ మొదలుపెట్టినట్లు తెలిసింది. మొత్తం మీద జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక మూడు పార్టీల్లో హీట్ రేపుతుందని చెప్పాలి.

# ములుగు జిల్లాకు ఐటీ కంపెనీ



**వరంగల్ :** ములుగును ఐటీ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. రూ.6 కోట్లతో ఐదు అంతస్తుల అత్యాధునిక ఐటీ భవనాన్ని నిర్మించనున్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా టాస్క్ సెంటర్‌లో ఐటీ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే సిరి ఇన్ఫోటెక్ అనే కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని కార్యకలాపాలు ప్రారంభించారు. దీని ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఐటీ విప్లవం సృష్టించి వేల సంఖ్యలో ఉద్యోగాలను కల్పించాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. తెలంగాణలోని వెనుకబడిన మన్యం జిల్లా ములుగును భవిష్యత్తులో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. స్థానిక యువతకు ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. జిల్లాలో పెద్ద ఐటీ కంపెనీలను ఆకర్షించేలా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ములుగు పట్టణ శివారులో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో రూ.6 కోట్లతో అత్యాధునిక ఐటీ భవనం నిర్మించనున్నారు. ఈ ఐదు అంతస్తుల భవనం కోసం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు ప్రతిపాదనలు పంపించారు. ఒక్కో అంతస్తులో ఒక్కో ఐటీ కంపెనీని ఏర్పాటు చేసి, వేల సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.నిర్మాణ బాధ్యతలను పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖకు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో ఉన్న తరహాలోనే ఈ భవనంలో అన్ని రకాల వసతులు కల్పించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల మంజూరు కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు, ములుగులో ఇప్పటికే ఏర్పాటు చేసిన టాస్క్ ) సెంటర్‌లో యువతకు ఐటీ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఐటీ కంపెనీల ప్రాజెక్టులకు అనుగుణంగా ఉండే కోర్సులపై దృష్టి సారించి యువతను సిద్ధం చేస్తున్నారు. శిక్షణ పూర్తి అయిన వెంటనే ఇక్కడే ఉద్యోగాలు పొందేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ఐటీ కంపెనీలను ఆకర్షించే దిశగా తొలి అడుగు పడింది. ములుగులోని టాస్క్ సెంటర్ ఆవరణలో సిరి ఇన్ఫోటెక్ అనే కంపెనీతో ఒప్పందం చేసుకుని నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవనంలో ఉద్యోగులు, మేనేజర్ల గదులు, వెయిటింగ్ హాల్ వంటి సౌకర్యాలు కార్పొరేట్ స్థాయిలో కల్పించారు. త్వరలోనే మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈ కేంద్రాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఈ కంపెనీ సేవలు మరింత విస్తరించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏజెన్సీ ప్రాంతమైన ములుగులో ఐటీ విప్లవం సృష్టించి చరిత్ర సృష్టించాలని ములుగు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది.

## 20 నెలలు.. 20వేల కోట్లు నెలకు 1000 కోట్ల అప్పు

-మొదటిపేజీ తరువాయి

చేసిన అప్పులపై అనేక సందర్భాలలో.. వివిధ వేదికలపై విమర్శలు చేస్తోంది.తాజాగా ఓ ప్రైవేట్ న్యూస్ ఛానల్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అప్పుల గురించి ఒక సెటైరికల్ వీడియో రూపొందించింది. ఆ వీడియోను భారత రాష్ట్ర సమితి ఐటి విభాగంలో పనిచేసే ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దానిని భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రీ ట్వీట్ చేశారు.. కాంగ్రెస్ పార్టీ పెద్దల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండానే.. ఈ వీడియో ద్వారా తన మనసులో ఉన్న మాటను మరోసారి కేటీఆర్ బయట పెట్టారు. ,"భారత రాష్ట్ర సమితి అంత గొప్పగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తే.. ఉద్యోగులకు ఏరియర్స్ ఎందుకు చెల్లించలేదు.. కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించలేదు.. ఆరోగ్యశ్రీ బకాయిలు ఎందుకు అంతలా పెరిగిపోయాయి.. చివరికి ఔటర్ రింగ్ రోడ్డు ను కూడా తాకట్టు పెట్టారు కదా.. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ఆర్థిక క్రమశిక్షణ అంత గొప్పగా ఉంటే ఇవన్నీ ఎందుకు జరిగాయని" కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు.

# మెత్తబడుతున్న కవిత

**హైదరాబాద్ :** కొద్దిరోజులుగా భారత రాష్ట్ర సమితి శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత సొంత పార్టీలో కొంతమంది నాయకులపై యుద్ధం ప్రకటించారు. ఆ యుద్ధాన్ని అలాగే కొనసాగిస్తున్నారు. తన తండ్రిని దేవుడు అంటూనే.. తనను ఇబ్బంది పెడుతున్న నాయకులను దయ్యాలు అని కల్వకుంట్ల కవిత ఆరోపిస్తున్నారు. సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ తనదైన శైలిలో విమర్శలు చేస్తున్నారు. వాస్తవానికి కల్వకుంట్ల కవిత స్థానంలో మరొక నాయకుడు ఉంటే కేసీఆర్ ఇప్పటికే తన పార్టీ నుంచి బయటికి పంపించేవారు. కల్వకుంట్ల కవిత ఆయన కుమార్తె కాబట్టి నిశ్శబ్దంగా ఉంటున్నారు.కల్వకుంట్ల కవిత కూడా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూనే.. తన మానస పుత్రిక జాగృతిని బలోపేతం చేస్తున్నారు. జాగృతి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. గత పది సంవత్సరాలుగా జాగృతి విషయంలో అంతగా సీరియస్ నెస్ చూపించని కవిత.. కొద్దిరోజులుగా జాగృతిని బలోపేతం చేస్తున్నారు. జిల్లాలకు కమిటీలు ఏర్పాటు చేశారు. సింగరేణి కార్మిక సంఘం నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఒక రకంగా తెలంగాణ అప్పటి పరిస్థితులను ఆమె చూపిస్తున్నారు.భారత రాష్ట్ర సమితిలో తన తండ్రిని దేవుడు అని వ్యాఖ్యానించిన ఆమె.. కొంతమంది నాయకులను దయ్యాలు అని ఆరోపిస్తున్నారు. అంతేకాదు ఒక నాయకుడిని ఉద్దేశించి ఇటీవల లిల్లీపుట్ అని కూడా ఆరోపించారు. అయితే అటువంటి కవిత ఇప్పుడు సొంత పార్టీ లోకి వెళ్తున్నారా.. త్వరలో దానికి ముహూర్తం ఖరారయిందా.. ఈ ప్రశ్నలకు అవును అనే సమాధానం చెబుతున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతి జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఒక సర్క్యులర్ విడుదల చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ కలవకుండా కవిత తన సామాజిక మాధ్యమ వేదికలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ తెలంగాణ తల్లి విగ్రహాలను ఆమోదించేది లేదని పేర్కొన్నారు. అదే కాదు ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ తల్లి విగ్రహాలు ఎక్కువ రోజులు నిలబడవని కవిత స్పష్టం చేశారు. వచ్చే రోజుల్లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ విగ్రహాలను సకల మర్యాదలతో గాంధీభవన్ కు పంపిస్తామని కవిత ట్వీట్ చేశారు.ఈ ట్వీట్ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది. ఎందుకంటే భారత రాష్ట్ర సమితి తిరిగే అధికారంలోకి వస్తే అనే పదాన్ని వాడారు కాబట్టి కవిత.. తిరిగి సొంత పార్టీలోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కెసిఆర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడం వల్లే కవిత ఆ వ్యాఖ్యలు చేశారని సమాచారం. ఇటీవల రాఖీ పండుగ సందర్భంగా కేటీఆర్ కు కవిత రాఖీ కట్టని విషయం తెలిసిందే. పైగా కేటీఆర్ భారత రాష్ట్ర సమితికి కార్య నిర్వాహక అధ్యక్షుడిగా ఉన్నారు.

## అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

అధికారులు అవసరమైన ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలి. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రధానంగా హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి. జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ తక్షణమే స్పందించాలి" అని సీఎం ఆదేశించారు.

## వాజపేయి నాయకత్వంలో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచిన భారత్

**హైదరాబాద్ :** అటల్ బిహారీ వాజపేయి పుణ్యతిథి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు వాజపేయి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వాజ్ పేయి విశిష్ట సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు , రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రా రెడ్డి , రాష్ట్ర కార్యదర్శులు డా. ఎస్. ప్రకాష్ రెడ్డి , మాధవి , సీనియర్ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి ఒకసారి 13 రోజులు, మరోసారి 13 నెలలు, తర్వాత నాలుగున్నర సంవత్సరాలు ప్రధానమంత్రిగా పనిచేశారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచింది. ఆర్థికంగా కూడా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన పాలన ఒక నిదర్శనం.గ్రామీణ సడక్ యోజన, ప్రధానమంత్రి స్వర్ణ చతుర్భుజ ప్రాజెక్ట్ ద్వారా జాతీయ రహదారులు, ఎయిర్‌పోర్టులు వంటి అనేక మౌలిక వసతుల నిర్మాణాలు జరిగాయి.పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన సమయంలో ప్రపంచంలోని అనేక దేశాలు భారత్‌పై ఆంక్షలు విధించాయి. అయినప్పటికీ వాజపేయి గారి నాయకత్వంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపించారు.వాజపేయి గారి పాలనను భారతదేశ చరిత్రలో స్వర్ణయుగంగా పరిగణిస్తారు.బియ్యం, గోధుమల వంటి ముఖ్యమైన ధాన్యాల సరఫరా, ఎగుమతి వ్యవస్థలో మార్పులు ఆయన పాలనలోనే చోటుచేసుకున్నాయి.వాజపేయి గారి జయంతిని ప్రతి సంవత్సరం భారత ప్రభుత్వం మరియు బిజెపి "గుడ్ గవర్నెన్స్ డే"గా నిర్వహిస్తోంది.వాజపేయి గారు స్వయంసేవక్ సంఘ్ ప్రచారకుడిగా తన జీవితం ప్రారంభించి, ఆర్ఎస్ఎస్ నుంచి భారతీయ జనతా పార్టీలో చేరి దేశ ప్రధానిగా కావడం ఆయన అసామాన్య వ్యక్తిత్వానికి నిదర్శనం.అలాంటి గొప్ప వ్యక్తులను తీర్చిదిద్దిన ఆర్ఎస్ఎస్‌కు మనమంతా రుణపడి ఉన్నాం. వాజపేయి గారి లాంటి మహనీయులను దేశానికి అందించిన ఆర్ఎస్ఎస్, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిలాంటి నాయకులను కూడా తీర్చిదిద్దింది.రహదారుల నిర్మాణం ద్వారా దేశాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించిన వాజపేయి గారు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన దార్శనిక నాయకుడు.కొందరు ఆర్ఎస్ఎస్‌పై తప్పుగా మాట్లాడుతున్నారు. కానీ ఆర్ఎస్ఎస్ భారతదేశంలో పుట్టిన, భారతదేశం కోసం పుట్టిన సంస్థ. విమర్శకుల్లా చైనా, పాకిస్థాన్ ప్రయోజనాల కోసం మాట్లాడే పార్టీ కాదు.పేదలకు ఇండ్లు కల్పించాలనే సంకల్పంతో వాజపేయి గారు వాంబే అనే పథకాన్ని ప్రారంభించారు. అప్పట్లో దత్తాత్రేయ పార్లమెంట్ సభ్యులుగా ఉండగా, ఈ పథకం కింద అనేక మంది పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చారు. ఇప్పటికీ వారు ఆ ఇళ్లలో నివసిస్తూ లబ్ధి పొందుతున్నారు.కానీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయాయి.స్వాతంత్ర్య దినోత్సవం రోజున సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టారు. రూ.22,500 కోట్లు కేటాయించి ఇండ్లు నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు కడతామని హామీ ఇచ్చింది. కానీ 19 నెలలు గడిచినా ఇప్పటి వరకు ఇండ్లు ఇచ్చిన దాఖలాల్లేవు. నిజమైన పేదలకు ఇండ్లు ఇవ్వకుండా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించే ప్రయత్నం జరుగుతోంది. దీని వలన అర్హులైన పేదలు మోసపోతున్నారన్నారు..అటల్ బిహారీ వాజపేయి గారు ఆదర్శపురుషుడు. ఆయన పాలన మనకు స్ఫూర్తి, మార్గదర్శనం. బిజెపి కార్యకర్తలు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు, ప్రతి రాజకీయ నాయకుడు కూడా ఆయన ఆశయబాటలో నడవడానికి కృషి చేయాలని నేను రామచంద్రా రావు కోరారు.

## పోలవరం కాఫర్ డ్యామ్.. రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా..?

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అసెంబ్లీ ఎన్నికల వేళ అత్యంత అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై కేవలం 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను దించి బీఆర్ఎస్‌పై బురదజల్లిన బీజేపీ నేతలు.. కళ్లముందు రెండోసారి కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై ఎందుకు మౌనంగా ఉన్నారు..? ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర?త్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

## ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలి



**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు కల్వర్టులు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద ఇంజినీర్లు విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అందుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల విభాగాలతో ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.

# సంపాదకీయం

## పారదర్శకతకు 'సుప్రీం' పట్టం

ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ప్రత్యామ్నాయం ఏమీ ఉండదని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)కి సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతోనైనా అర్థమై ఉండాలి. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఆ సంఘం ఆదరా బాదరాగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఓటర్ల జాబితా సవరణ మొదలెట్టింది. ఎందరు ఎన్ని అభ్యంతరాలు చెబుతున్నా బేఖాతరు చేసింది. అసలు ఈ సవరణ తీరే వేరు. ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్లను నమోదు చేసుకోవటం, జాబితాలో అప్పటికే ఉన్నవారిని సరిపోల్చుకోవటం, చిరునామాలో లేనివారిని తొలగించటం సాగిపోయేది. కానీ ఇప్పుడు ఆఖరుసారి ఓటర్ల జాబితా పూర్తి స్థాయి సవరణ జరిగిన 2003 జనవరి 1ని ప్రాతిపదికగా తీసుకుని, ఆ తర్వాత జాబితాల్లోకి ఎక్కినవారిని ఈసీ సంశయ ఓటర్లుగా పరిగణిస్తోంది. వారినుంచి రకరకాల ధ్రువపత్రాలు అడుగుతోంది. ఇవన్నీ 1955 నాటి జాతీయ పౌరసత్వ చిట్టా (ఎన్‌ఆర్‌సీ)లో నిర్దేశించిన పత్రాలు. సారాంశంలో ఈ ఓటర్లంతా ముందుగా దేశ పౌరులమని నిరూపించుకోవాలి. తమ పుట్టుకకు సంబంధించిన ధ్రువీకరణ పత్రా లతోపాటు తల్లిదండ్రుల జనన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి. ఆధార్, గతంలో ఈసీయే జారీచేసిన ఓటరు గుర్తింపు కార్డు కూడా పనికిరాదట. పనికొచ్చే పత్రాల్లో పాస్‌పోర్టు ఉంది. కానీ ఆ పాస్‌పోర్టు సాధించటానికి పౌరులు ఆధార్ కార్డే చూపుతారని ఈసీ మరిచింది. ఒకపక్కఆందోళనలు సాగుతుండగానే సాగిన ఈ 'సర్' ప్రక్రియ తర్వాత ప్రకటించిన ఓటర్ల జాబితా ముసాయిదాలో ఏకంగా 65 లక్షలమంది పేర్లు గల్లంతయ్యాయి. 22 లక్షలమంది మరణించారని తేలిందని, రెండు చోట్ల ఓటుహక్కున్నవారు 7 లక్షల మంది కాగా, వలసపోవటం వల్లనో, ఇతర కారణాల వల్లనో 35 లక్షలమంది జాడలేదని అంటున్నది. అలాంటివారి పేర్లు తొలగించామని చెబుతోంది. నోటీసులిచ్చి, వాదనలు విని తొలగించామంటోంది. నిరుడు జూలై నుంచి డిసెంబర్ వరకూ ఓటర్ల జాబితాలను సరిచూసి, అవసరమైన సవరణలు చేసి ఈ ఏడాది జనవరిలో ఈసీ తుది జాబితా ప్రకటించింది. అందులో 7.90 కోట్లమంది ఓటర్లుండగా, తాజా ముసాయిదాలో 7.24 కోట్లమంది పేర్లున్నాయి. ఈ ఆర్నెల్లలో 22 లక్షల మరణాలు, మరో 35 లక్షల మంది వలసలు లేదా ఆచూకీ లేకపోవటం మాయాజాలం అనిపించటం లేదా? పైగా ఈసారి కేవలం నెల్లాళ్ల వ్యవధిలో... అంటే జూన్ 24న మొదలై జూలై 25 వరకే ఈ ప్రక్రియ సాగింది. ఇంత తక్కువ వ్యవధిలో ఇన్ని కోట్లమంది అర్హతల్ని తేల్చిపారేయటం ఎలా సాధ్యమైందన్న సంశయాలు చాలామందికొచ్చాయి. ఈ విషయంలో నిందలు పడుతున్నా ఈసీ గంభీర వదనంతో 'మీ దగ్గర ఆధారాలున్నాయా?' అని ఎదురు ప్రశ్నించటం మరిన్ని సంశయాలకు దారి తీసింది. ఇది ఈసీకీ, ఆరోపణలు చేస్తున్న నేతలకూ మధ్య పంచాయతీ కాదు. ఆ ఆరోపణలు అవాస్తమని రుజువు చేస్తే ఈసీ విశ్వసనీయతే పెరుగుతుంది. లేనట్టయితే విపక్షాలు చేసే 'ఓట్ చోరీ' ఆరోపణను జనం నమ్ముతారు. సుప్రీంకోర్టు గురువారం చెప్పింది కూడా ఇదే! తొలగించినవారి పేర్ల ఎదురుగా కారణమేమిటో పేర్కొంటూ జాబితా విడుదల చేయాలనీ, పేరు లేదా ఓటర్ క్రమ సంఖ్య టైప్ చేయగానే వివరాలు కనబడేలా ఆ జాబితా ఉండాలనీ ధర్మాసనం ఆదేశించింది. నిజానికి 'ఓట్ చోరీ' ఆరోపణ రాకముందు అలాంటి సదుపాయం ఉంది. అటు తర్వాత మాయమైందంటే ఏమనుకోవాలి? ఈ వివరాలతో పార్టీలకు జాబితా అందించామన్న ఈసీ వాదనలో పస లేదు. ఓటుహక్కు కోల్పోయినవారు కారణం తెలుసుకోవటానికి పార్టీల చుట్టూ తిరగాలా? జాబితా వెల్లడైతే ఓటర్ల గోప్యత హక్కుకు విఘాతం కలుగుతుందన్న సాకు అర్థరహితం. చనిపోయినవారి, ఆచూకీ లేనివారి హక్కులకై ఈసీకి ఎందుకంత తాపత్రయం? 'సర్' వల్ల ఎలాంటి పర్యవసానాలుంటాయో ఆ సంస్థకు అర్థమైనట్టు లేదు. బిహార్‌లోని 40 లోక్‌సభ స్థానాల్లో ఒక మీడియా సంస్థ తాజా ముసాయిదా ఆధారంగా విశ్లేషించగా దిగ్భ్రాంతి కరమైన అంశాలు వెల్లడయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 24 చోట్ల నెగ్గినవారి మెజారిటీ కన్నా ఇప్పుడు తొలగించిన ఓటర్ల సంఖ్య అధికం! ఉదాహరణకు బెగుసరాయ్‌లో విజేత మెజారిటీ 81,480. కానీ అక్కడ తొలగించిన ఓటర్లు 1,23,178 మంది. షోహర్ స్థానంలో తొలగించిన వారు 1,09,723 అయితే, ఆ ఎన్నికల్లో విజేత మెజారిటీ 29,143! ఏ ఎన్నికల్లోనైనా అధిక ధరలు, నిరుద్యోగం వంటివి చర్చకొస్తాయి. ఈసీ నిర్వాకంతో రాగల బిహార్ ఎన్నికల్లో ఓటర్ల జాబితా తిరకాసే ప్రధాన అంశం కాబోతోంది. ఇది ఎన్డీయే కూటమికి మంచి పరిణామమైతే కాదు.ఓటర్ల జాబితాలో పేరు తొలగించటమంటే పోటీ చేయటానికిగల హక్కును నిరాకరించటం కూడా. ఇది బిహార్‌తో ఆగదు. ఎన్నికలు జరగనున్న కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళ నాడులకు కూడా విస్తరిస్తుంది. ఇంత అస్తవ్యస్తంగా, ఇంత గోప్యంగా ఉండే ప్రక్రియ ద్వారా ఇంతకూ ఈసీ సాధించదల్చుకున్నదేమిటి?

# సంబురాలు చేసుకోండి, కానీ..!




2025 ఆగస్టు 14న స్టాండర్డ్ అండ్ పూర్ (ఎస్ అండ్ పీ) గ్లోబల్ రేటింగ్స్ భారత సార్వభౌమాధికార క్రెడిట్ రేటింగ్‌ను 'బీబీబీ (మైనస్)' నుంచి 'బీబీబీ'కి పెంచింది. తద్వారా 18 ఏండ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్‌లో అత్యల్ప స్థాయిలో ఉన్న రేటింగ్‌కు ముగింపు పలికినట్టు అయ్యింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ రేటింగ్ సవరణ ఆర్థిక రంగంతోపాటు పాలకులకు ఆనందాన్ని కలిగించింది. అధికార పార్టీ నేతలు, మద్దతుదారులు ఈ అప్‌గ్రేడ్‌ను దేశ ఆర్థిక స్థిరత్వానికి నిదర్శనమని పేర్కొంటున్నారు. కానీ, అనుమానాస్పదమైన అంకెలు, సందేహాస్పదమైన డేటా, నెరవేరని సామాజిక-ఆర్థిక వాగ్దానాల నీడలో భారత ఆర్థిక వ్యవస్థలో మార్పులను గత కొన్నేండ్లుగా గమనిస్తున్న నాలాంటి ఫైనాన్షియల్ జర్నలిస్టు, కార్పొరేట్ న్యాయవాదికి రేటింగ్ అప్‌గ్రేడ్‌పై ఆచితూచి స్పందించాల్సిన సందర్భం ఇది. భారత క్రెడిట్ రేటింగ్ అప్‌గ్రేడ్ అవ్వడం కేవలం ఒక సంకేతం కాదు. గ్లోబల్ ఇన్వెస్టర్లు, రుణదాతల్లో భారత పబ్లిక్ ఫైనాన్స్, క్రెడిట్ విశ్వసనీయత గణనీయంగా మెరుగుపడిందనడానికి నిదర్శనం. భారత కంపెనీలు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో చౌకగా నిధులను పొందవచ్చు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెరిగే అవకాశం ఉంది. రూపాయి, సావరిన్ బాండ్లు విశ్వసనీయతను సంతరించుకుంటాయి. విదేశీ రుణ ఖర్చులు తగ్గుతాయి. మన ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించడంతో భారత్ వాణిజ్య రంగంలో సవాళ్లను ప్రస్తుతం ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో బలమైన క్రెడిట్ రేటింగ్ ఉండటం ఎంతో కీలకం. ఎస్ అండ్ పీ తాజా రేటింగ్ అనేది బలమైన స్థూల ఆర్థిక మౌలిక అంశాలు, మెరుగైన ద్రవ్య విశ్వసనీయత, స్థిరమైన ఆర్థిక ఏకీకరణలపై ఆధారపడింది. భారత రుణ-జీడీపీ నిష్పత్తి ప్రస్తుతమున్న 83 శాతం నుంచి 2029 ఆర్థిక సంవత్సరం నాటికి 78 శాతానికి తగ్గుతుందని ఈ ఏజెన్సీ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం వచ్చే మూడేండ్ల సగటు జీడీపీ వృద్ధిరేటు 6.8 శాతం ఉండవచ్చని భావిస్తున్నది. కరోనా మహమ్మారి తర్వాత పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులతో ఈ వృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం చెప్తున్నది. అయితే, ఈ వెలుగుజిలుగుల శీర్షికల నడుమ భారత ఆర్థిక పథం సంక్లిష్టంగా ఉన్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 2014 నుంచి భారత ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల కనిపిస్తున్నప్పటికీ, బీజేపీ పాలనలో అధికారిక డేటా రిపోర్టింగ్, విధాన ఫలితాలపై మొదటినుంచీ వివాదాలున్నాయి. స్వతంత్ర పరిశీలకులు, ఆర్థిక నిపుణులు డేటా సమగ్రతను ప్రశ్నిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా భారత ఆర్థిక శాఖ మాజీ సలహాదారు అర్వింద్ సుబ్రమణియన్ అనేక ఆరోపణలు చేశారు. 2012 తర్వాత జీడీపీ వృద్ధి గణాంక విధానంలో సర్దుబాట్ల వల్ల 2-2.5 శాతం అధికంగా అంచనా వేశారని ఆయన అంటున్నారు. జీడీపీ సగటు వృద్ధిరేటు 7 శాతమని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. కానీ, ఇతర అంచనాలు మాత్రం అది 5 శాతం ఉండొచ్చని సూచిస్తున్నాయి. ఇది విధానాలు, రాజకీయాలపై పర్యవసానాలను కలిగి ఉంటుంది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని ప్రధాని మోదీ పదే పదే చెప్పే వాగ్దానం నెరవేరలేదు. లీక్ అయిన 2017-18 నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్‌వో) నివేదిక ప్రకారం దేశంలో నిరుద్యోగిత రేటు 6.1 శాతం. ఇది గత 45 ఏండ్లలో అత్యధికం. ఈ నివేదిక విడుదలను ఆలస్యం చేస్తూ, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)ను హైలైట్ చేయాలని ప్రభుత్వం చూసింది. కానీ, అర్బన్, యువతలో నిరుద్యోగంపై అంచనాలను చాలా తక్కువ చేసి చూపడం కొనసాగుతున్నదని విమర్శకులు అంటున్నారు. 2011-12 నుంచి 2018 మధ్యకాలంలో 1.5 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు. నిరంతరం ఉద్యోగాల సృష్టి కోసం అత్యధిక డిమాండ్ ఉండే, అధిక జనాభా ఉన్న ఈ దేశంలో ఇది పెద్ద ఎదురుదెబ్బ. దేశంలో తయారీ రంగంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, ఎగుమతులను పెంచడానికి ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం 'మేక్ ఇన్ ఇండియా'. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ, 2014లో జీడీపీలో 15 శాతం ఉన్న తయారీరంగం వాటా 2022 నాటికి 13 శాతానికి పడిపోయింది. అదే సమయంలో దీర్ఘకాల ఉద్యోగాల సృష్టి లేదా ఎగుమతుల్లో పురోగతి సాధించినట్టు స్పష్టమైన ఆధారాలు లేవు. అందుకు బదులుగా సేవల రంగం, అనధికారిక ఆర్థిక వ్యవస్థ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఇటీవలి సంక్షోభ సమయంలో ఈ బలహీనత బయటపడింది. దేశంలో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతిఆయోగ్ చెప్తున్నది. కానీ, వరల్డ్ బ్యాంక్, ఆక్స్‌ఫామ్ వంటి స్వతంత్ర సంస్థల అంచనాలు భిన్నంగా ఉన్నాయి. భారత్‌లో పేదరికం 1215 శాతానికి దగ్గరగా ఉండవచ్చని వరల్డ్ బ్యాంక్ అంచనా వేసింది. అయితే ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం.. భారతదేశంలోని అత్యంత ధనవంతులైన 1 శాతం మంది వద్ద జాతీయ సంపదలో 40 శాతం పోగుబడింది. ఇది 2014లో ఉన్న 22 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. అసమానతలో గణనీయమైన పెరుగుదలను ఇది సూచిస్తున్నది. ప్రభుత్వం వాగ్దానం చేసినట్టుగా సంపద పెరుగుదల ఫలితాలు సామాన్యులకు చేరలేదు. భారత వృద్ధి దృశ్యం నుంచి అనేక వర్గాలు మినహాయించబడ్డాయి. ఎస్ అండ్ పీ రేటింగ్ అప్‌గ్రేడ్ అనేది భారత ఆర్థిక క్రమశిక్షణ, లోటు నియంత్రణ, ద్రవ్య విజ్ఞతపై ఆధారపడి ఉంది. మహమ్మారి అనంతరం ఉద్దీపనల వల్ల ఆర్థిక లోటు 2020-21లో ఉన్న 9.3 శాతం నుంచి 202526 నాటికి 4.4 శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. ద్రవ్య లోటు తగ్గింపు కోసం ప్రభుత్వం సులభమైన, సరళమైన విధానాన్ని ఎంచుకున్నది. మూలధన వ్యయాన్ని 201415లో 1.6 శాతం నుంచి 202526లో 3 శాతానికిపైగా పెంచింది. అదే సమయంలో సంక్షేమం, మౌలిక రంగంలో వయాన్ని బలోపేతం చేస్తున్నది. అయితే, శీర్షికల్లో మాత్రమే కనిపించే పురోగతి ఈ అంకెల గారడీని దాచిపెడుతుందని పరిశీలకులు విమర్శిస్తున్నారు. బడ్జెట్ వెలుపల రుణాలు, బడ్జెట్ పరిధికి మించిన సబ్సిడీలు, నామమాత్రపు జీడీపీ అంచనాలు.. వాస్తవ రుణాలు, లోటు స్థాయిలను మరుగునపరిచాయని చెప్పవచ్చు. 202425 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం 9.4 శాతం పెరిగినప్పటికీ, అందుకు తగ్గట్టుగా వసూళ్లు మాత్రం లక్ష్యాలను చేరుకోలేదు. దేశ స్థూల ప్రభుత్వ రుణాలు 2020లో జీడీపీలో 88 శాతం ఉండగా, ఇప్పుడు 82 శాతానికి తగ్గాయి. అయినప్పటికీ ఆందోళనకరమైన పరిస్థితి అని చెప్పక తప్పదు. ముఖ్యంగా సంక్షేమం, మౌలిక వసతుల విస్తరణ కోసం దేశీయ రుణాలపైనే ప్రభుత్వం ఎక్కువగా ఆధారపడుతున్నది. వడ్డీ వ్యయాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. ఆదాయం-జీడీపీ నిష్పత్తి అత్యల్పంగా ఉండటం భారతదేశం భవిష్యత్తులో ఆర్థికపరమైన ప్రమాదాలకు గురిచేస్తుంది. ప్రభుత్వ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణ, డిజిటలైజేషన్, లేబర్ కోడ్‌లు వంటి సంస్కరణ ప్రయత్నాలు జరిగాయి. కానీ, నెమ్మదిగా అమలు చేయడం, బ్యూరోక్రాటిక్ ప్రతిబంధకాలు, మారుతున్న రాజకీయ పరిస్థితుల వల్ల కొన్నిసార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. వృద్ధిని క్రమశిక్షణతో సమతుల్యం చేస్తూ ఆర్థిక బలోపేతానికి భారతదేశం కట్టుబడి ఉందని 2025-26 బడ్జెట్ స్పష్టం చేసింది. అయితే, దీన్ని కొనసాగించేందుకు ఆదాయ స్థాయిలు, ఉత్పాదకత వేగంగా వృద్ధి చెందాలి. అదే సమయంలో మూలధన వ్యయం గణనీయంగా పెరగాలి. ఎస్ అండ్ పీ చూపించిన నమ్మకానికి విధానంలో స్థిరత్వం, మౌలిక రంగంలో పెట్టుబడులే ఆధారం. కానీ, ఈ అభివృద్ధి ఫలితాలు అన్ని వర్గాలకు కాకుండా, కొన్ని వర్గాలకే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2014 నుంచి బీజేపీ అధికారంపై పూర్తి పట్టు సాధించడంతో ఆర్థిక నిర్వహణలో కేంద్రీకృత విధానం ఏర్పడింది. కానీ, దీని వల్ల డేటా స్వతంత్రత క్షీణిస్తుందని విపక్ష నేతలు, ఆర్థికవేత్తలు, మాజీ బ్యూరోక్రాట్లు సహా విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల ముందు తమకు ప్రతికూలంగా ఉన్న సూచీలను అణచివేయడం వంటి చర్యలు నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్‌లో రాజీనామాలకు దారితీసింది. అంతేకాదు, రాజకీయ లబ్ధి కోసం గణాంకాల మాయాజాలం పావుగా మారుతున్నదనే భయాందోళనలు వ్యక్తమయ్యాయి. పారదర్శకత ఒక వివాదాస్పద అంశంగా మారింది. విశ్వసనీయ ఆర్థిక నిర్వహణ అంటే గణాంక సంస్థలను బలోపేతం చేయడం, స్పష్టమైన పద్ధతులు, స్వతంత్ర ఆడిట్‌లు, నిజాయితీతో కూడిన రిపోర్టింగ్ ఉండేలా చూడటం. డేటా సమగ్రతపై నెలకొన్న వివాదాలు ఎస్ అండ్ పీ చూపిన విశ్వాసంపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి. అంకెలు స్వయం ప్రేరేపిత అంచనాలను కాదు, వాస్తవ పురోగతిని ప్రతిబింబించాలి. కార్పొరేట్ ఇండియా, ప్రపంచ ఇన్వెస్టర్లకు ఈ రేటింగ్ అప్‌గ్రేడ్ సులభసాధ్యత, తమకు పెట్టుబడి వ్యయాలను, ఎఫ్‌డీఐలపై ధీమాలను సమకూరుస్తుంది. 202425 ఆర్థిక సంవత్సరంలో తక్కువ మూలధన ఖర్చులు, 81 బిలియన్ డాలర్ల ఆశాజనక ఎఫ్‌డీఐ దీన్ని రుజువు చేస్తున్నది. అయితే, ఆర్థిక ఆరోగ్యం, చట్టపరమైన సంస్కరణలు, విధాన స్థిరత్వం, సంస్థాగత బలాలపై రాజీ ఎంతమాత్రం కుదరదు. 2024 ఎన్నికలలో బీజేపీ స్పష్టమైన మెజారిటీని కోల్పోవడంతో విధానపరమైన అనిశ్చితి నెలకొంది. చట్టపరమైన, ఆర్థిక సంస్కరణలను ఇది సంక్లిష్టం చేసింది. ఈ నేపథ్యంలో వ్యాపార వర్గాలు ప్రభుత్వ గణాంకాలపై మాత్రమే ఆధారపడకుండా, స్వతంత్ర శ్రామిక మార్కెట్ డేటా, ఆ రంగం పనితీరు సూచీలు, ప్రైవేట్ ఆడిట్లపై ఆధారపడాల్సిన అవసరం ఉంది. ఎస్ అండ్ పీ అప్‌గ్రేడ్ పెరుగుతున్న ప్రపంచ విశ్వాసానికి ఒక సూచిక. కానీ, ఇది లోతైన నిర్మాణాత్మక మార్పు లేదా సమగ్ర ఆర్థిక విజయాన్ని ధ్రువీకరించదు. బీజేపీ పాలనలో భారతదేశ అభివృద్ధి గాథ వైరుధ్యాలతో నిండి ఉన్నది. ఆకర్షణీయమైన వృద్ధి గణాంకాలు, నిరంతర నిరుద్యోగం, పెరుగుతున్న అసమానతలు, రాజీపడిన గణాంక నిర్వహణతో ఇది కూడి ఉన్నది. పురోగతి సాధించడం వాస్తవం. అదే సమయంలో సందేహాలు కూడా వాస్తవమే.భారతదేశం ఇప్పుడు పతాక శీర్షికల్లో కనిపించే విజయాల నుంచి గణనీయమైన సంస్కరణల వైపు కదలాలి. అంటే డేటాలో సమగ్రతను పునరుద్ధరించడం, స్వతంత్ర సంస్థలను బలోపేతం చేయడం, పారదర్శక పద్ధతులను ప్రోత్సహించడం, అధికారిక గణాంకాలపై కఠినంగా ఆడిట్ చేయడం. అప్పుడే భారతదేశ వృద్ధి విస్తృతంగా, దీర్ఘకాలికంగా, నిజంగా, సమగ్రంగా ఉంటుంది. ప్రస్తుతానికి రేటింగ్ అప్‌గ్రేడ్ ఒక మైలురాయి మాత్రమే. ఫినిష్ లైన్ కానే కాదు. పాలకులు, ఇన్వెస్టర్లు, పౌరులు భారతదేశ పురోగతిపై సంబురాలు జరుపుకొంటే ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ, ఆశావాదంతో, శ్రద్ధతో, పారదర్శకతతో జవాబుదారీతనంపై అచంచలమైన నిష్ఠతో మాత్రమే విజయోత్సవాలు చేసుకోవాలి. అప్పుడు మాత్రమే భారతదేశ ఆర్థిక కథనం పూర్తిగా, అందర్నీ ఒప్పించేలా చెప్పబడుతుంది.

# మేల్కొనకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదం!

'ఫాసిజం అనేది ఒక్క రాత్రిలో రాదు. మెల్లమెల్లగా దేశంలోకి చొచ్చుకువస్తుంది. వ్యవస్థలను క్రమంగా బలహీనపరుస్తుంది. ఆ తర్వాత ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా సమాధి చేస్తుంది..' జర్మనీలో నాజీ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చాలా మంది చరిత్రకారులు, రచయితలు చేసిన వ్యాఖ్యలివి.. ప్రస్తుతం భారతదేశం అటువైపే ప్రయాణిస్తున్నదా? అనే తీవ్రమైన ఆందోళన ప్రజాస్వామ్యవాదులను కలచివేస్తున్నది. ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న తీరును ఇటీవల రాహుల్ గాంధీ బయటపెట్టాక.. ఈ ఆందోళన మరింత పెరిగింది. ఇండియాలో కూడా అలాంటి సిద్ధాంతాలను అనుసరిస్తున్నారా అనే అనుమానం వ్యక్తమవుతున్నది. ఈ అనుమానం.. వాస్తవరూపం దాల్చే దారిలో అడుగులు పడక ముందే.. ప్రజలు, ముఖ్యంగా యువత మేల్కొనాల్సిన అవసరముంది. లేకుంటే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడి.. ప్రజల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పరిణామాలు.. ఆనాటి జర్మనీలో నాజీల పాలనా లక్షణాలను గుర్తుకు తెస్తున్నాయని విమర్శకులు, మేధావులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాజీ పాలనలో హిట్లర్ ఒక్కడినే దేశరక్షకుడిగా చిత్రీకరించారు. అప్పుడు జర్మనీలో జాతీయతను ఒక ఆయుధంగా మలిచి.. ప్రశ్నించే, విమర్శించే వారిని దేశద్రోహులుగా ముద్రవేసేవారు. ఇప్పుడు ఇండియాలోనూ భారత్ మాతాకీ జై వంటి నినాదాలను జాతీయతకు, తమ రాజకీయ ఎజెండాకు ఒక సాధనంగా మలుచుకుంటున్నారు. భారత్ లో విపక్ష పార్టీల నేతలు, వారి కుటుంబసభ్యులపై ఈడీ, సీబీఐ, ఐటీ వంటి ప్రభుత్వ సంస్థల ద్వారా వారిని బలహీనపర్చే కార్యక్రమం కొనసాగుతున్నది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే నేతలు, మేధావులు, సామాజిక కార్యకర్తలపై దేశద్రోహం ముద్ర వేసి అనేక సంవత్సరాలుగా జైళ్లలో ఉంచుతున్నారు. మైనార్టీలైన ముస్లింలు, క్రైస్తవుల పట్ల వివక్ష పెరిగేలా కుట్రలు పన్ని అమలు చేస్తున్నారు. సీఏఏ, ఎన్ఆర్సీ వంటి చట్టాలు ఇందులో భాగమే అనే అభిప్రాయాలున్నాయి. గోరక్షకుల దాడులు, మతమార్పిడి ఆరోపణలతో దాడులు, మణిపూర్‌లో జాతి హింస వంటివి ఈ వివక్షను స్పష్టంగా సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాల్సిన ఎలక్షన్ కమిషన్ పై వస్తున్న తీవ్రమైన ఆరోపణలు ఇందుకు నిదర్శనం. అయితే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా ఈసీ సరైన జవాబు ఇవ్వకపోవడం ఈ అనుమానాలను మరింత బలోపేతం చేస్తున్నది. కొన్నేళ్లుగా వెలువడుతున్న తీర్పులను చూస్తే న్యాయవ్యవస్థపైనా ఒత్తిడి ఉన్నట్లు స్పష్టమవుతున్నది. అంతేకాకుండా గతంలో బీజేపీ ప్రతినిధిగా పని చేసిన ఒక నాయకురాలిని బాంబే హై కోర్టు జడ్జిగా ప్రతిపాదించడం కూడా ఇందులో భాగమేననే చర్చ జరుగుతున్నది. 'ఎలాంటి నేరం చేయకున్నా దేశంలోని అనేక మంది కవులు, రచయితలు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు జైళ్లలో మగ్గుతున్నారు.. కానీ బహిరంగంగా మారణహోమానికి పిలుపునిచ్చేవారికి మాత్రం బెయిల్ దొరుకుతున్నది' అని అరుంధతి రాయ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. విమర్శనాత్మక ఆలోచనలను అణచివేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. విమర్శలు చేసినందుకు జేఎన్ యూ వంటి వర్సిటీల్లో విద్యార్థులు, ప్రొఫెసర్లు దాడులకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఇదీ జర్మనీలో నాజీల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయన్నారు. జోసెఫ్ గోబెల్స్ నాయకత్వంలోని ప్రచార మంత్రిత్వ శాఖ జర్మనీలో మీడియాను పూర్తిగా నియంత్రించింది. ఇప్పుడు భారతదేశంలో మీడియా స్వేచ్ఛ క్రమంగా క్షీణిస్తున్నదని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వంటి సంస్థలు గుర్తించాయి, 2025 వరల్డ్ ఫ్రీడమ్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాల్లో మీడియా స్వేచ్ఛలో ఇండియా 151వ స్థానంలో ఉన్నది. అంతేకాకుండా ప్రతిసంవత్సరం వివిధ కారణాలతో వందలాది మంది జర్నలిస్టులను అరెస్ట్ చేస్తున్నారు. జర్నలిస్టుల హత్యలు సైతం జరుగుతున్నాయి. నాజీల పాలనలో మీడియా అంతా ప్రభుత్వ అనుకూల వార్తలను మాత్రమే ప్రసారం చేసేది. భారత్ లోనూ ప్రస్తుతం మీడియా ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు చోటివ్వకుండా ప్రభుత్వ భజననే చేస్తున్నది. భారతదేశ ప్రధాన ప్రతిపక్ష నేత లేవనెత్తిన సందేహాలను దేశవ్యాప్తంగా అనేక పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా కవర్ చేయకపోవడం, అప్రధాన వార్తగా ప్రచురించడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఇంటర్నెట్ షట్ డౌన్ లు, సోషల్ మీడియా కంటెంట్ ను బ్లాక్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం దేశపాలకులు అనుసరిస్తున్న విధానాలు ప్రజల్లో ఒకరకమైన అనుమానం, భయాన్ని సృష్టిస్తున్నాయి. చరిత్ర చెప్పిన పాఠాల నుంచి ప్రజలు ఇప్పటికైనా నేర్చుకోవాలి. అందరూ ఏకమవ్వాలి. భారతదేశం ఫాసిజం వైపు జారకుండా కాపాడుకోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు కదలాలి.

# టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ కు అరుదైన ఫొటోను అందచేసిన కాంగ్రెస్ నేతలు





**ఉప్పల్,ఆగస్టు16(సూర్యరేఖ)** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఉప్పల్, మేడ్చల్,అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జీలు మందుముల పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి,లు కలిసి ఫొటోను అందచేశారు.మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేను,సీఎం రేవంత్ రెడ్డితో కలిశారు. ఈ అరుదైన ఫొటోను సేకరించి ఫ్రేం కట్టించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు అందచేశారు.

## శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని పూజలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఆగస్టు16 (సూర్యరేఖ)** మీర్ పేట హౌసింగ్ బోర్డుకాలనీ డివిజన్ పరిధిలోని న్యూనర్సింహనగర్ కాలనీలో ప్రభోద సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని పూజలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ప్రబోధ సేవాసమితి నిర్వహకులు మాట్లాడుతూ శ్రీకృష్ణుని వాడ వాడలా పల్లకిపై ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవాసమితి నిర్వహకులు,సభ్యులు నాయకులు గాజుల శ్రీనివాస్,రమేష్ రాథోడ్ సంతోష్ రావు,శేఖర్ గౌడ్, దండెం నరేందర్ కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో చీరా,సారే, పసుపు కుంకుమలతో ఘనంగా తెప్పోత్సవం





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు16(సూర్యరేఖ)** హైదరాబాద్ భాగ్యనగర్ లోని జంట జలాశయాలు నిండుకుండలా మరి పొంగి పొర్లుతూన్న సందర్భంగా కార్వాన్ సబ్జిమండి గంగపుత్ర సంఘం అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సబ్జిమండి ప్రాంతంలో గల గంగాపరమేశ్వరి ఆలయంలో గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి నుండి మేళ తాళాలతో,మహిళామణులే మంగళహారతులతో భారీ ఉరేగిపుతో తెప్పోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించి గంగమ్మ మూసి పుష్కరిణిలో నిమర్జనం చేశా రు.ఈ సందర్భంగా దొర్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ...గంగపుత్రలకు (బెస్త కులస్తులకు) జీవనాధారమైన చేపల పెంపకం తద్వారానే జీవనోపాధి యని అన్నారు.భాగ్యనగర్ లోని జంట జలాశయాలు నిండుకుండలా మారడం,ముచుకుందా నది నీరు వదలడం గంగపుత్రుల జీవనాధార మైనటువంటి ఆ గంగమ్మ తల్లిని శాంతించాలని కోరుకుంటూ అమ్మవారికి విశేషమైన పూజలు చేయడం ఆనవాయతీగా వస్తుందని,అదే మాదిరిగా ఈ సంవత్సరం అమ్మవారికి చీరా సారే పసుపు కుంకుమలతో అమ్మవారికి సంఘం యొక్క ఆధ్వర్యంలో పూజలో చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ పదాధికారులు ప్ర.కార్యదర్శి ఆనందిసి వేణు బాబు,గూడబోయిన శివరత్నం కట్ట లింగం,ఉపాధ్యక్షులు నాసా నర్సింగ్ రావు గుడిమణి కేశవులు,అంబటి విజయ్ ఆనంద్ కుడుముల రాకేష్,మామిడి మల్లేష్ మామిడి సురేష్,కట్ట అంజయ్య సలహాదారులు నిరంజన్ బాబు, కుడుముల కృష్ణ,విజయ్ కిషోర్ మహిళా అధ్యక్షురాలు కుడుముల స్వాతి తదితర పదాధికారులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే..

**భారీ వర్షంలో ఎమ్మెల్యే మదన్మోహన్ పర్యటన..**



**కామారెడ్డి,ఆగస్టు16(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గం కామారెడ్డి మండలంలో కన్నాపూర్ తండా,పోసానిపేట్,ఉప్పల్వాయి గ్రామలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే మదన్మోహన్ పరిశీలించారు.నేరుగా లబ్దిదారులతో మాట్లాడుతూ. సమస్యలను అధికారులు పరిష్కరించాలని సూచించారు.ఇంకేమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతామణి అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మకాలనీలు ఏర్పాటు చేస్తామన్నారు.ఇటీవల గృహ నిర్మాణశాఖ ఎండీ గౌతమ్ ని కలిసి నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిపెందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంత రం ఏకదటిగా కురుస్తున్న వర్షానికి కన్నాపూర్ వాగు ఉధృతంగా ప్రవహి స్తుండటంతో బ్రిడ్జిపై నుండి రాకపోకలు నిలిచిపోతే ఎమ్మెల్యే గ్రామస్థులతో కలిసి బ్రిడ్జిని సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. మదన్మోహన్ వెంట కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడుగిరెడ్డి మహేందర్ రెడ్డి . కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు


## జాతీయ పురస్కారానికి డాక్టర్ బాలు..

**న్యూఢిల్లీలో పురస్కారాన్ని అందజేయనున్న లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా..**



**కామారెడ్డి,ఆగస్టు16 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కోసం దేశంలోనే అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించడం,వ్యక్తిగతంగా 77సార్లు రక్తదానం చేసిన ందుకు గాను ఐవిఎఫ్ జాతీయ పురస్కారానికి ఎంపిక అయ్యాడు.ఈ పురస్కారాన్ని 19వ తేదీ మంగళవారం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా,కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెఘవాల్ చే న్యూఢిల్లీలోని హెూటల్ దిఅశోక్ లో అందుకోవడం జరిగింది.ఈ అవార్డును అందుకోవడానికి సహకరించిన ఐవీఎఫ్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్,సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకునికి ఆనంద్ కుమార్ జన్మదిన శుభాకంక్షాలు..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు16 (సూర్యరేఖ)** నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాంపల్లి నియోజకవర్గం ఆ పార్టీ విద్యార్థి నాయకుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సంగీత్ చౌహాన్ కు నాంపల్లి నియోజక వర్గం ఇంచార్జ్ సిహెచ్.ఆనంద్ కుమార్ గౌడ్యాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉప్పల్ ఓల్డ్ విలేజ్ లో రూ.1.50 లక్షలతో సీసీ రోడ్,డ్రైనేజీ నిర్మాణ పనులు





## పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఆగస్టు16 (సూర్యరేఖ)** ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో రూ.58 లక్షలతో సీసీ రోడ్డు,రూ.92 లక్షలతో జరుగుతున్న డ్రైనేజీ పనులను శనివారం పరిశీలించారు.ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, ఏ.ఈ. రాజ్ కుమార్,తో కలిసి ఓల్డ్ భరత్ నగర్ లోని అమృత్ రెడ్డి సంఘం ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.త్వరలోనే ఉప్పల్ డివిజన్‌లోని మిగత ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న ఒపెన్ డ్రైనేజీ,సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ ఈగా ఆంజనేయులు ముదిరాజ్,భూసం రఘునాథరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,రామ్ రెడ్డి,బుర్ర ఈశ్వర్ గౌడ్,వేముల పరమేష్,నల్ల రాజిరెడ్డి స్వర్ణాకర్, అన్నపురెడ్డి చంద్రారెడ్డి శివయాదవ్ బల్ల పరమేష్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి బజార్ నవీన్ గౌడ్, రంగుల శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ సాయినగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్,ఆగస్టు16(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్‌లోని వెంకట్ సాయినగర్ లో రూ.30 లక్షలతో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న వెంకట్ సాయి నగర్ ప్రజల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని వారికి ఇచ్చిన మాట ప్రకారం పనులను పూర్తి చేసాం ఇప్పుడు ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో వెంకట్ సాయినగర్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాడి నిరంజన్ గౌడ్ పడిగం నగేష్, తమ్మాలి రవి,బాలరాజ్,నాగరాజ్,మోహన్,భాస్కర్, శంకర్ గిదేష్,చందన్ సింగ్,నిరంజన్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## భారతదేశ పురోగతికి వాజ్పేయి కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకం..

బీజేపీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గంజి రఘునాథ్



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు16(సూర్యరేఖ)** భారతరత్న అవార్డు గ్రహీత భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ మహనీయుని చిత్రపటానికి బీజేపీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గంజి రఘునాథ్ పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భం గా గంజి రఘునాథ్ మాట్లాడుతూ...భారతదేశ పురోగతి పట్ల వాజ్‌పేయి నిబద్ధత,అభివృద్ధి స్వావలంబన కలిగిన దేశాన్ని నిర్మించే ప్రయత్నాలను కీర్తించారు. భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి ఆయన అంకితభావం,సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరినీ ప్రేరేపిస్తూనే ఉన్నాయన్నారు. భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి ఆయన అంకితభావం,సేవా స్ఫూర్తి. భారతదేశాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరినీ ప్రేరేపిస్తూనే ఉన్నాయి అన్నారు.

## రెండవసారి బీజేపీ జిల్లా సెక్రెటరీగా చిమ్మనమైన శ్రీనివాస్ నియామకం..



**నిజాంపేట,ఆగస్టు16(సూర్యరేఖ)** బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు జిల్లా టీంని ప్రకటించడం జరిగింది.జిల్లా జనరల్ సెక్రటరీ గా నిజాంపేట మండలం బచ్చురాజ్ పల్లి గ్రామానికి చెందిన చిమ్మనమైన శ్రీనివాస్ ని రెండవసారి నియమించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘు నందన్‌రావుకి జిల్లా అధ్యక్షులు వెల్దాస్ మల్లేష్ గౌడ్,లకు ధన్యవాదములు తెలిపారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సమూచిత స్థానం ఉంటుందని, అలాగే పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సమస్యల మీద అను నిత్యం పోరాడుతనని,అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయడంక మొగిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

## ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్న వై.వెంకటేశం ను సన్మానించిన నాయకులు





**నిజాంపేట,ఆగస్టు16(సూర్యరేఖ)** వంజరి కులంలో విశేష సేవలు అందజేసిన తెలంగాణ వంజరి సంఘం ఉపాధ్యక్షులు ఎదుగని వెంకటేశంకు తార్నాకలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వంజరి సంఘం భవనంలో సన్మానించి ఉత్తమ పురస్కారాన్ని అందించారు.ఈ సందర్భంగా నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయనను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.వంజరి కుల బాంధవులకు ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్న ఆయన ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజా మహేందర్ నసీరుద్దీన్, మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ ఆప్కారి తిరుమయ్య,సామల మహేష్ భూమా గౌడ్, రాజేందర్ గౌడ్ రాజిరెడ్డి శ్రీకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట వెంకటేశ్వర ఆలయంలో భక్తి శ్రద్ధలతో పుష్పార్చన



**రామాయంపేట,ఆగస్టు16(సూర్యరేఖ)** శ్రావణమాసం భక్తుల కోసం ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువస్తుంది.ఆ మాసంలోని ప్రతి శనివారం ప్రత్యేక పూజలతో భక్తి తరంగాలు ఉట్టిపడతాయి.ఈ క్రమంలో రామాయంపేట మండల కేంద్రంలోని శ్రీపద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నాలుగవ శనివారం పుష్పార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ పుష్పార్చన కార్యక్రమంలో ఇన్నెట్టి అశోక్. సంఘని సుధాకర్.పుష్పాంజలి వెంకన్నలు పాల్గొని స్వామివారికి పంచామృతాభిషేకం,అష్టోత్తర శత నామావళి పఠనం నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలు అలంకరించి రంగురంగుల పూలతో స్వామివారిని సుందరంగా ముస్తాబు చేశారు.ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు మహాదర్శనం కల్పించారు.పుష్పార్చన ప్రత్యేకతగా ఈసారి ఆలయ ప్రాంగణం పూల సువాసనలతో ముక్తకంఠంగా మారింది.వివిధ రకాల పూలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకం జరిపి,భక్తులు భక్తిస్ఫూర్తితో హారతులు సమర్పించారు.పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి కృప కోసం ప్రార్ధనలు చేశారు.ప్రతి ఏడాది శ్రావణమాసంలో ఇలాంటి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆలయ సంప్రదాయమని కమిటీ సభ్యులు తెలిపారు. ఈసారి కూడా భక్తుల సహకారంతో పుష్పార్చన విజయవంతంగా జరిగిందని వారు పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు..




**నిజాంపేట,ఆగస్టు16(సూర్యరేఖ)**మండల వ్యాప్తంగా కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కృష్ణాష్టమి జన్మదినం సందర్భంగా స్కూలకు సెలవు ప్రకటించడంతో చిన్నారులను వారి తల్లిదండ్రులు శ్రీకృష్ణుని గోపికమ్మ వేషధారణ వేసి మురిసిపోయారు. అలాగే మరికొందరు వారి పిల్లలకు శ్రీకృష్ణుని వేషధారణ వేసి కృష్ణుని పాటలతో రీల్స్ చేసి వాట్సాప్ స్టేటస్ లో పెట్టుకొని పండుగ యొక్క ప్రాముఖ్యతను చాటారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్,ఆగస్టు16 (సూర్యరేఖ)** బీసీలకు 42 శాతం విద్య,ఉద్యోగాలలో రాజకీయ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలిపిన నేపథ్యంలో ప్రభుత్వ ముఖ్యసలహాదారు వేం నరేందర్ రెడ్డిని మున్నూరుకాపు తెలంగాణ రాష్ట్ర యువక మండలి ఉపాధ్యక్షులు,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,ఎస్సి సెల్ ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,పంతులూరి భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,ఆగస్టు16(సూర్యరేఖ)**కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా తిరుమల చేరుకున్న ఆయన. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ దంపతులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా,ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...శ్రీవేంకటేశ్వరుడి కృపా కటాక్షాలతో ఎమ్మెల్యేగా నాలుగుసార్లు గెలుపొందానని తెలిపారు.ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ ఏడుకొండల స్వామిని కోరుకున్నానని వెల్లడించారు.స్వామివారిని దర్శించుకున్న వారిలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు టి.శేఖర్ గౌడ్ దంపతులు,తదితరులు ఉన్నారు.

# లయన్స్ జిల్లా కార్యదర్శిగా లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం



**నిజాంపేట,ఆగస్టు16(సూర్యరేఖ)**లయన్స్ క్లబ్ రామాయంపేట చార్టర్ సభ్యుడిగా 36 సంవత్సరాలుగా ఆర్తుల సేవయే పరమావధిగా ఆర్తులకు అన్ని రంగాలలో సేవలందిస్తూ గత రెండున్నర దశాబ్దాలుగా రక్త అవయవ దానాల అవగాహనకు కృషి చేస్తూన్న రాజశేఖర్ రెడ్డిని 2025-2026 సంవత్సరానికి గాను లయన్స్ జిల్లా 320-డిరక్త అవయవ దానాల అవగాహన కార్యదర్శిగా లయన్ ఏ.అమర్నాథ్ రావు లయన్స్ జిల్లా గవర్నర్ నియమించగా ఆదివారం సాయంత్రం హైదరాబాదులోని కె.వి.ఆర్ కన్వెన్షన్ కొంపల్లిలో పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.కాగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ,రక్త అవయవ దానాల ప్రచారానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ముఖ్యంగా యువతి యువకులకు అవగాహన కల్పిస్తూ వృద్ధులకు ఆపదలో ఉన్నవారికి లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి లయన్స్ క్లబ్ రామాయం పేట చార్టర్ సభ్యుడిగా సేవలందిస్తున్నారని,నేడు సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రక్త అవయవదానాల అవగాహనకు కృషి చేయవలసిందిగా,ఈ పదవిలో నియమిస్తున్నట్లు లయన్స్ గవర్నర్ అమర్నాథ్ రావు అన్నారు. గతంలో కూడ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ ఫిబ్రయిషీయో అలివేరా షియాన్ డాక్టర్ పట్టీహిల్ ల ద్వారా రక్త,అవయవ దానాల గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది.ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలలో విస్తృతంగా మారుమూ ల గ్రామాలలో కూడా ప్రచారం నిర్వహించి నందులకు లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్, ఇండియన్ లైన్స్ ఫ్రైడ్ డాక్టర్ జి.బాబురావు, లయన్ ఎం.విజయలక్ష్మి జిల్లా మొదటి వైస్ గవర్నర్, లయన్ డి.నరసింహారాజు జిల్లా రెండవ వైస్ గవర్నర్ లు రాజశేఖర్ రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి ఇప్పటి వరకు 55మార్లు రక్తదానం చేసి ప్రాణాపాయకర స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేస్తున్నారని రక్తదాన శిబిరంలను నిర్వహిస్తూ, రక్త,అవయవ దానంల ప్రాముఖ్యతను కరపత్రముల, గోడపత్రికల ద్వారా విస్తృత ప్రచారం చేయడం వల్ల మారుమూల గ్రామాలలో సైతం అవయవ దానానికి ప్రజలు సంసిద్ధం వ్యక్తం చేస్తున్నారని అమర్నాథ్ రావు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఎనిమిది లయన్స్ జిల్లాలలో రక్తదాన శిబిరాల నిర్వహణకు యువతి యువకులను ప్రోత్సాహ పరుస్తున్నారని అన్నారు.స్కూల్స్ మరియు కళాశాలలో వ్యాసరచన,వకృత్వ పోటీలను నిర్వహిస్తూ,విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని గవర్నర్ లయన్ ఏ.అమర్ నాథ్ రావు అన్నారు.లయన్స్ క్లబ్ రామాయం పేట గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాల ద్వారా రోగులకు,పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను అభినందించారు. రాష్ట్రంలో అన్ని రంగాలలో లయన్స్ ఉత్తమ సేవలందించారని ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డికి అప్పగించిన రక్త అవయవ దానంలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని లయన్స్ నాయకులు అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్,రామాయంపేట ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,మెదక్ సంస్థల ద్వారా పరిసర ప్రాంతాలలో అన్ని విషయాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ముఖ్యంగా రక్త, అవయవదానాలపైన యువతి యువకులకు, మారుమూల గ్రామస్తులకు అవగాహన కల్పించి, లయన్స్ జిల్లా 320-డిలోని నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్ నిర్మల్ హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్, మెదక్,సిద్దిపేట,సంగారెడ్డి జిల్లాలలో సామాజిక మాధ్యమాలలో మరియు పత్రికలలో ప్రత్యేక అవగాహనకు కృషిచేసినందు లకు పలువురు లయన్స్ నాయకులు రాజశేఖర్ రెడ్డిని అభినందించారు.

# హబ్సిగూడ మలబార్ గోల్డ్ షోరూంలో బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన



**ఉప్పల్,ఆగస్టు16 (సూర్యరేఖ)** హబ్సిగూడ మల బార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో "అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన" నిర్వహించారు.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతిరత్నాభరణాలను ప్రదర్శించారు.ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అం తులేని హుందాతనంతో కూడినవి.నగిషీ చెక్కిన ప్రతీ ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తోంది.ఈ అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనని ముఖ్యఅతిధులు మెంబెర్స్ ఉన్నత అధికారులు మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో మలబార్ గోల్డ్ డైమండ్స్ టీంప్రారంభించారు. అద్వితీయ మైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించబడిన వజ్రాభరణాలు,వివాహ మరియు పార్టీ సంబరాల కోసం,"ఎరా"అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా"జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "డివైన్"భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం"స్టార్లెట్"పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన హబ్సిగూడలో 16 ఆగష్టు నుండి 24 ఆగష్టు,2025 వరకు నిర్వహించబడు తుంది.ఈ "అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన" సందర్భంగా ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. రత్నాభరణాల మరియు అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు ని, 2025 సెప్టెంబర్ 07 వరకు మాత్రమే షరతులు వర్తిస్తాయి. మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు నికరబరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్యతగ్గింపు,నూరు శాతం బి.ఐ.ఎస్ హెచ్యు ఐడిహాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహిం చిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభ రణాలు బైబ్యాక్ గ్యారెంటీ నాణ్యతను తనిఖీ చేయ డానికి క్యారెట్ ఎనలైజర్ జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణవంటి వాగ్దానాలను అందిస్తుంది.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..



**నారాయణపేట,ఆగస్టు16(సూర్యరేఖ)** నారాయణపేట మండలం,లోకపల్లి గ్రామంలో వెలసినటువంటి శ్రీకృష్ణుని మందిరంలో భారతీయ కిసాన్ సంఘ్ సభ్యుల సమక్షంలో పూజలు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా గ్రామ ప్రజలు ఈ సారి కొండారెడ్డిపల్లి చెరువు ఆలుగు పారిన సందర్భంగా రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని,పంటలు పండి అధిక దిగుబడులు రావాలని,గ్రామంలో పిల్ల పాపలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీకృష్ణుని స్మరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకబ,జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప,పట్టణ కార్యదర్శి అంజయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు గొడుగు లక్ష్మీనారాయణ,తంగో విశ్వనాథరెడ్డి,సింగారం నరసింహులు బాల్ రెడ్డి, మల్లప్ప,మునిసిపల్ మాజీ కౌన్సిలర్ ఉట్కూరు సూర్యకాంత్ లక్ష్మీపురం మాజీ స ర్పంచ్ రామ్మోహన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్వాతంత్ర్య సమరయోధురాలు రాణిఅవంతి బాయికి ఘన నివాళులు..




**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు16 (సూర్యరేఖ)** భారతీయ రాజపుత్ రాణి స్వాతంత్ర్య సమరయోధురాలు రాణిఅవంతిబాయి జయంతిని పురస్కరించుకుని అవంతిబాయి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోషామాల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సోమరాజుసింగ్ తెలంగాణ మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు కేయం.గురు చరణ్ బృందం పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో భారతీయ తిరుగుబాటు సమయంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీతో పోరాడారని,ఆమె లోధి రాజ్‌పుత్ కమ్యూనిటీకి చెందినది కావున 21వ శతాబ్దంలో లోధి రాజ్‌పుత్ రాజకీయాల్లో ఆమె ఒక ఐకాన్‌గా నిలిచిందన్నారు.

## గౌతమ్ మోడల్ హైస్కూల్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు..




**నారాయణపేట,ఆగస్టు16 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండల పరిధిలోని కోయిల్ సాగర్ రోడ్డులో ఉన్నగౌతమ్ మోడల్ హైస్కూల్ లో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగ సూర్యచంద్ర ఫౌండేషన్ యాజమాన్యం సూర్యమోహన్ రెడ్డి అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు రావడంజరిగింది.ఈ కా ర్యక్రమంలో గౌతం మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి,ప్రిన్సిపల్ రాధిక,ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లి లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ రమేష్



**బెల్లంపల్లి,ఆగస్టు16 (సూర్యరేఖ)** భారీ వర్షాలకు వర్షపు నీరు చేరిన లోతట్టు ప్రాంతాలను బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.కాల్ టెక్స్ పై ఓవర్ బ్రిడ్జి ఏరియాలోని కాలనీలలో భారీగా వర్ధనీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.మున్సిపల్ అధికారులు జెసిబిని తీసుకువచ్చి కాలువలలో కోరుకుపోయిన కూడికను తీయించారు. అడ్డంగా ఉన్న రోడ్డును తొలగించి వర్షపు నీరు పోయేలా తగిన చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. బెల్లంపల్లి ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలిగిన తమకు కాల్ చేయాలని, ఏలాంటి సమస్యలు ఉన్న వెంటనే స్పందించి తగిన సహాయం చేస్తామని తెలిపారు.గ్రామంలో మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు





**రాజేంద్రనగర్,ఆగస్టు16(సూర్యరేఖ)** శ్రీకృష్ణుడి జీవితం అందరికీ ఆదర్శమని,అలాంటి గొప్ప చరిత్రను తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సమితి అధ్యక్షులు పెండ్యాల చంద్రమోహన్ అన్నారు.శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కమిటీ కార్యదర్శి గొట్టి అనిల్ హాజరై జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు.వందన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు,సమితి ఉపాధ్యక్షులు సదాల చంద్రా రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు కృష్ణుడు,గోపికల చక్కటి వేషధారణతో శివరాంపల్లి గ్రామంలోని అన్ని వీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నేతాజీ యువజన సంఘం దగ్గర విద్యార్థులు యోగ్ చాప్,చెక్కభజన డంబుల్స్ వంటి సాంస్కృతిక కళాత్మక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మనసంస్కృతి సంప్రదాయాలు,చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం పాఠశాలలో ఉట్టి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమితి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కందాడ జనార్దన్ రెడ్డి,రాగిచెట్టి యాదిరెడ్డి,కమిటీ కార్యదర్శి గొట్టే అనిల్,సభ్యులు ఆకుల జగదీష్,పాఠశాల ప్రధానాచార్యులు కావలి శ్రీనివాస్,ఆచార్య బృందం పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణుని గోపికల వేషాధారణతో నృత్య ప్రదర్శనలు వచ్చిన అతిథులందరినీ అలరించాయి.

# అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు








**రాజేంద్రనగర్,ఆగస్టు16(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ ఇస్కాన్ టెంపుల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అభిషేకాలు పూజలు నిర్వహించారు.ఉదయం నుంచి దాదాపుగా 20 వేల మంది దర్శించుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా హరే రామ హరే కృష్ణ స్వర్ణలతో దేవాలయం అంతా భక్తిశ్రద్ధలతో మారుమోగిపోయింది.ఇస్కాన్ టెంపుల్ వారు దాదాపుగా 60 వేల మంది దర్శించుకుంటారని అంచనాతో భారీ ఏర్పాట్లు నిర్వహించారు. వర్షాకాలం కావడంతో టెంట్లని కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భారీ పోలీస్ బందోబస్తుతో పాటు ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నట్లు ఇస్కాన్ టెంపుల్ మేనేజర్ సాచి నందన్ హరిదాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ దేవాలయం సీతారాం,దాస్,చైతన్య,అవతార్,దాస్,మధుర కన్ను దాస్, అనంత, ఆచిత్య,దాస్,లు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు..









**కన్నయ్య,గోపికలుగా వేషధారణలో అలరించిన చిన్నారులు..**

**రాజేంద్రనగర్,ఆగస్టు16(సూర్యరేఖ)** శ్రీకృష్ణుడు జన్మించిన రోజును పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.శ్రీకృష్ణాష్టమి సందర్భంగా అత్తాపూర్ ఇస్కాన్ టెంపుల్ కు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తెల్లావారుజాము నుంచే అన్ని కృష్ణ దేవాలయాలలో స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం భక్తుకు అన్న ప్రసాద వితరణ చేశారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని టీఎన్జీఎస్ కాలనీ యాదవ్ భవన్ లో ఉట్టికట్టి కృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులతో ఉట్టిని కొట్టించారు. శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టిని కొట్టేందుకు పోటీ పడుతుండగా తోటి చిన్నారులు నీటిని చిమ్మారు.ఆహ్లాదకర వాతావరణంలో కేరింతల మధ్య శ్రీకృష్ణాష్టమి వేడుకలు సంబురంగా జరిగాయి.

**చిన్న పిల్లల సందడి...**

కృష్ణాష్టమి రోజు చిన్న పిల్లల సందడి అంతా ఇంత కాదు.ఇంట్లో చిన్న పిల్లలు ఉన్న వాళు తమ బిడ్డలను కన్నయ్య,గోపికలుగా అలంకరించి మురిసిపోయారు.అలాగే మరికొందరు వారి పిల్లలకు శ్రీకృష్ణుని వేషధారణ వేసి కృష్ణుని పాటలతో రీల్స్ చేసి వాట్సాప్ స్టేటస్ లో పెట్టుకొని పండుగ యొక్క ప్రాముఖ్యతను చాటారు.సంస్కృతి ,సంప్రదాయాలను చిన్ననాటి నుంచే చిన్నారులకు తెలియయాలని ప్రతి సంవత్సరలగానే ఈ సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించామని పిల్లల తల్లులు తెలిపారు.కన్నయ్య,గోపికల వేషధారణలో ఉన్న చిన్నారుల ఫోటోలను సామాజిక మధ్యామాల్లో షేర్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

## ఈసీ కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..



**రాజేంద్రనగర్,ఆగస్టు16(సూర్యరేఖ)** ఈసీ కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది.రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిస్మత్ పూర్ బాబమ్మకాలనీ ఈసీ కాలువలో ఓవ్యక్తి మృతదేహం శనివారం కొట్టుకువచ్చింది.గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృతదేహాన్ని కాలువ నుంచి బయటకు తీశారు.మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదు. మృతుడు దాదాపు 35 నుంచి 40 సంవత్సరాల వయసు ఉంటుందని మృతుని ఒంటిపై షర్టు,డ్రాయర్ మాత్రమే ఉందని పోలీసులు తెలిపారు. ఈసీ కాలువలో చేపలు పట్టేందుకు వచ్చి ప్రమాదవశాత్తు కాలువలోకి పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా జిల్లా సర్పంచ్ ఫోరమ్ మాజీ అధ్యక్షులు సంగమేష్ పటేల్ పట్టినరోజు వేడుకలు..



**అందోల్,ఆగస్టు16(సూర్యరేఖ)** రాయికోడ్ మండలం,మందాపూర్ గ్రామ బస్వారాజ్ పటేల్ పెద్ద కుమారుడు,యువజన నాయకులు సంగారెడ్డి జిల్లా సర్పంచ్ ఫోరమ్ మాజీ అధ్యక్షులు సంగమేష్ పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పెద్ద ఎత్తున తరలివచ్చి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులు,నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మాజీ సర్పంచ్ నవీన్,మైనార్టీ పేదల పెన్నిధి మక్షుద్ జంగి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విట్టల్ రెడ్డి యువనాయకుడు దత్తు,నాగ్వర్ సయ్యద్, రాయికోడ్ నడిమిదొడ్డి రాజు,మాజీ సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ..మంచికి మారు పేరు అయినటువంటి బస్వారాజ్ పటేల్ ఎంతో మందికి సేవచేసిన గొప్పనాయకుడు,వారి పెద్ద కుమారుడు సంగమేష్ పటేల్ మందాపూర్ పూర్ సర్పంచ్ గా గెలిచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచ్ గా గెలిచి సంగారెడ్డి జిల్లా సర్పంచ్ ఫోరమ్ ఉపాధ్యక్షునిగా అయన చేసిన సేవలు మరువలేనివి వారి అభివందించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం...




**గోదావరిఖని,ఆగస్టు16(సూర్యరేఖ)** గోదావరిఖని చంద్రబాబుకాలనీలో నివాసం ఉంటున్న కల్లపెల్లి కొమరమ్మ గత వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.దశదినకర్మ చేయడానికి సోమత లేకపోవడంతో కొమరమ్మ కుటుంబ సభ్యులు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ ను సంప్రదించారు.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం సంస్థ బాధ్యులు ప్రముఖ పురహితులు రామోఝుల దామోదర్ శర్మ 26 కేజీల రైస్ బ్యాగును కొమరమ్మ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. అనంతరం డా.సురభి శ్రీధర్ మాట్లాడారు.నిరుపేద కుటుంబానికి చెందిన కొమరమ్మ అనారోగ్యంతో చనిపోవడం బాధాకరమని అన్నారు.ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబ సభ్యులు దశదినకర్మ చేయడానికి కూడా చేతిలో డబ్బులు లేకపోవడంతో తమ సంస్థను సంప్రదించడం జరిగిందని తెలిపారు.తమ సంస్థ బాధ్యులు ప్రముఖ పురోహితులు దామర శర్మ ద్వారా 26 కేజీల రైస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.తమ సంస్థ ద్వారాఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని.దీనిలో భాగంగానే నిరుపేద కుటుంబానికి సహాయం అందించడం జరిగిందని తెలిపారు.ఆర్థిక సహాయం అందించిన దామోదర్ శర్మకు తమ సంస్థ పక్షాన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని సురభి శ్రీధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వేముల రమేష్,కొమరమ్మ కుటుంబ సభ్యులు అన్నపూర్ణ సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణుడు చూపిన మార్గం అనుసరణీయం





కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి,లు

**రాజేంద్రనగర్,ఆగస్టు16(సూర్యరేఖ)**శ్రీకృష్ణుడి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు అన్నారు.శనివారం కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో కోకాపేట్ లోని హరే కృష్ణ హెరిటేజ్ టవర్ లో కృష్ణాష్టమి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి,లు కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రపంచానికి కృష్ణుడు చూపిన మార్గం అనుసరణీయమని వారు అన్నారు. శ్రీకృష్ణుడు ధర్మ సంస్థాపనార్థం ఎంతో కృషి చేశారని కొనియాడారు.నేటి యువతీ యువకులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. శ్రీకృష్ణుని చల్లని ఆశీస్సులు దీవెనలతో దేశం శాంతి సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలకు జీవితాంతం ఆనందంగా ఉండాలని వేడుకున్నట్టు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా హిందువులందరూ అంగరంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారని తెలిపారు. ప్రమాదకర స్థితిలో గోవులున్నాయని వాటిని పరిరక్షించుకుంటూ, పూజించాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రజలకు జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ జిల్లా ఓబీసీ కన్వీనర్ లక్ష్మీనారాయణ మణికొండ వైస్ చైర్మన్ నరేందర్ కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి కొమురయ్య,అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ మణికొండ మున్సిపల్ ప్రెసిడెంట్ రవికాంత్ నాగేష్ వెంకటేష్,బిక్షపతి యాదవ్ బీరప్ప మైపాల్ మహేష్ యాదవ్ విజయ్ శివరాజ్ మధుసూదన్ మన్మోహన్ రెడ్డి శేఖర్ రామారావు నర్సింగ్ మణికొండ మున్సిపాలిటీలోని నాయకులు కార్యకర్తలు,హరే కృష్ణ హెరిటేజ్ టవర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి రాంనగర్ బ్రిడ్జి సందర్శించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్







బెల్లంపల్లి రాంనగర్ బ్రిడ్జి వద్ద బారికేడ్ల ఏర్పాటు..

**బెల్లంపల్లి,ఆగస్టు16(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్ బ్రిడ్జి వద్ద వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుంది. తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి పరిస్థితులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్రిడ్జ్,ప్రమాదకరంగా ఉన్నందున ప్రజలు ఇటువైపు రావద్దని సూచించారు.ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు.ఆర్ఐ రమేష్ మాట్లాడుతూ... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజల రక్షణకు చర్యలు చేపడుతున్నామన్నారు.పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి తహసిల్దార్ ఎల్. శ్రీనివాస్,ఆర్ఐ రమేష్,మున్సిపల్ కమిషనర్ రమేష్ అసిస్టెంట్ శ్రీనివాస్,వార్డ్ ఆఫీసర్ మణికంఠ, కాంగ్రెస్ నాయకులు పోలు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్,మునిమంద రమేష్, సత్తిబాబు,మేకల శీను,చిట్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యేకు దుర్గం చిన్నయ్యకు తప్పిన ప్రమాదం







**బెల్లంపల్లి,ఆగస్టు16 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు త్రుటిలో ప్రమాదం తప్పింది.భారీ వర్షాలు కురుస్తున్నందున మాజీ ఎమ్మెల్యే నివాసం ఉంటున్న పట్టణంలోని సింగరేణి క్వార్టర్ పైకప్పు కూలింది.ఆ సమయంలో ఎమ్మెల్యే లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ఆయనఈ సందర్భంగా మాట్లాడుతూ...క్వార్టర్ మరమ్మతులు చేపట్టాలని సింగరేణి అధికారులకు విన్నవించిన స్పందించడం లేదని ఆరోపించారు. తాము రెండు మూడు రోజుల నుండి బెల్లంపల్లిలో లేకపోవడం వల్ల నాకు నా కుటుంబానికి పెద్ద ప్రమాదమే తప్పిందని,ఆ దేవుని దయవల్ల ప్రజల ఆశీర్వాదం వల్ల ఈ ప్రమాదం తప్పినట్టు వారు ఈ సందర్భంగా తెలిపారు.వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

## ప్రమాదకరంగా మారిన నాలా..

సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు16(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం తారాస్థాయికి చేరింది.పట్టించుకోవడంలో అధికారులు అలసత్వం వహిస్తుండటంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు.సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ లక్ష్మీనగర్ లో రోడ్డు కోసం తవ్వి పై కప్పు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారింది.గత నెల రోజులుగా ఈ దారి గుండా వెళ్లాలంటే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. జీహెచ ఎంసీ అధికారులు నిర్వాహణ లోపం కారణంగా రోడ్డు గుండా వరద నీటితో పారుతూ రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఫిర్యాదులు చేసినా స్పందించే పరిస్థితి కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## గణనాథున్ని తరలిస్తున్న క్రమంలో అపశృతి..

పాక్షికంగా ధ్వంసమైన గణనాథ విగ్రహాన్ని పల్లె చెరువులో నిమజ్జనం..
రెండు గంటల పాటు ట్రాఫిక్ జామ్..





**రాజేంద్రనగర్,ఆగస్టు16(సూర్యరేఖ)** నవరాత్రి ఉత్సవాలకు గణనాథుని తరలిస్తున్న సందర్భంలో అపశృతి దొరలింది.పాతబస్తీకి చెందిన గణేష్ మండప నిర్వాహకులు లక్ష్మీగూడ మైలార్ దేవ్‌పల్లి మీదుగా భారీ గణనాథ విగ్రహాన్ని వాహనంలో తరలిస్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.శనివారం సాయంత్రం లక్ష్మీగూడలో కొనుగోలు చేసిన భారీ గణనాథ విగ్రహాన్ని ఓపెన్ వాహనంలో లాల్ దర్వాజకు చెందిన మండప నిర్వాహకులు తరలిస్తున్నారు.పల్లె చెరువు సమీపంలో వాహనంపై ఉన్న విగ్రహం ఒకసారిగా పక్కకు వరిగి కింద పడిపడడంతో పాక్షికంగా ధ్వంసం అయింది.దాంతో అటుగా వాహనాలు రాకపోకలు స్తంభించిపో యాయి. సమాచారం అందుకున్న లాండ్ ఆర్డర్,ట్రాఫిక్ పోలీసులు క్రేన్ సహాయంతో విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు.అనంతరం ఉత్సవ నిర్వాహకులు పాక్షికంగా ధ్వంసమైన గణనాథ విగ్రహాన్ని పల్లె చెరువులో నిమజ్జనం చేశారు.గణేష్ విగ్రహం రోడ్డుపై పడడంతో ఆరాంఘర్ నుంచి బండ్లగూడ వరకు రెండు గంటల పాటు ట్రాఫిక్ జామ్ అయ్యింది.ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు.

## బాబుల్ రెడ్డినగర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..

సీసీ రోడ్డు పనులు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**రాజేంద్రనగర్,ఆగస్టు16(సూర్యరేఖ)** ఏళ్ల తరబడి బాబుల్ రెడ్డినగర్ వాసులను వేధిస్తున్న సిసి రోడ్డు సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సహకారంతో రూ.25 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి.సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా,ఓం ప్రకాష్, కిషోర్,రవి ముదిరాజ్,దినేష్,నాగరాజ్,జగదీష్, పూజారి రవి,లు పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకూడదన్నారు.పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ లాభాపేక్షతో కాకుండా సేవాభావంతో మన్నికగా ఉండేలా పనిచేయాలన్నారు.కాలనీలోని ఇతర సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా శంకర్ గౌడ్ నియామకం








**రామాయంపేట,ఆగస్టు16 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా చేరి రెండు పర్యాయాలు మున్సిపాలిటీ అధ్యక్షులుగా పనిచేసిన బిజెపి సీనియర్ నాయకులు రామాయంపేట పట్టణానికి చెందిన జంగంపల్లి శంకర్ గౌడ్ ను మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ చేతుల మీదుగా శనివారం మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ నాయకులు తనపై నమ్మకంతో నియమించినందుకు పార్టీ సిద్ధాంతాలకు తాను పూర్తిగా అంకితమై నీతి నిజాయితీగా నిబద్ధత కలిగి చిత్తశుద్ధితో పార్టీ కోసం పనిచేస్తానని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తాను పరిష్కారం చేసే దిశగా పని చేస్తానని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తాను సహచర నాయకులు కార్యకర్తలతో కలసికట్టుగా మండలంలోని గ్రామాలలో పర్యటిస్తూ పనిచేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి చేరవేస్తానని పేర్కొన్నారు.తాను జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్,లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్,నిజాంపేట మండల అధ్యక్షులు చిమ్మనమైన చంద్రశేఖర్, రామాయంపేట మండల అధ్యక్షులు నవీన్ కుమార్ గౌడ్ రామాయంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి,మెదక్ జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక ప్రజాప్రతినిధుల అనాలోచిత నిర్లక్ష్యం వల్లనే ప్రజాధనం వృధా..!







**పైప్ లైన్ వేయకుండానే రోడ్డు..**
**ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చూపుతున్న అలసత్వాన్ని ఖండించిన**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీ ఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేష్ కురుమ**

**రాజేంద్రనగర్,ఆగస్టు16(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చూపుతున్న అలసత్వాన్ని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేష్ కురుమ ఖండించారు. శనివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి సిసి రోడ్,ను పరిశీలించారు.అక్కడ స్థానికులు పైప్ లైన్ వేయకుండానే రోడ్డు వేస్తున్నారని ఇప్పటికే మురికి నీరు ఏరులై పారుతున్న మురికి నీటిపైప్ లైన్ వేయ కుం డానే రోడ్డు వేస్తున్నారని ప్రజలు మండిపడు తు న్నారన్నారు. ప్రజాధనాన్ని జిహెచ్ఎంసి ఇరిగేషన్ అధికారులకు అవగాహన ఉండి తెలిసి కూడా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారన్నారు. సివరేజ్ లైన్లు వేస్తానని తొవ్వి సివరేజ్ లైన్ వేయకుండానే మట్టిని పూడ్చి దాని పైనుండే రోడ్డు వేస్తున్నారు. అధికారులను ప్రజలు ప్రశ్నించాగ రోడ్డును వేసిన తర్వాత రోడ్డును పగలగొట్టి వేస్తామని బదులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.మరోచోట సివరేజ్ లైన్ అవసరం లేకున్నా అక్కడ సివరేజ్ లైన్ వేశారని,అక్కడ కూడా ప్రజాధనం వృధా అయ్యిందన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా మొదటి లేయర్(దొడ్డు కంకర) రోడ్డును వేస్తున్నప్పుడు వర్షం వచ్చి రోడ్డు మొత్తం తుడిచిపెట్టుకొని పోగా రెండవ లేయర్ సన్న కంకర నామమాత్రంగా వేసి చేతులు దులుపుకోవడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక ప్రజా ప్రతినిధుల అనాలోచిత నిర్లక్ష్యం వల్లనే ప్రజాధనం వృధా అవుతుందని స్థానికులు మండిపడుతున్నారు.

## ఘనంగా మంజీర విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు







**రామాయంపేట,ఆగస్టు16 (సూర్యరేఖ)** మంజీర విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణుని దివ్యచరిత్ర,శ్రీకృష్ణుడు జన్మించినప్పటి నుండి గోకులంలో చేసిన చిలిపి చేష్టలనుతో పాటు గోవర్ధన గోవర్ధనగిరి నెత్తి గోపులాని ఎలా కాపాడాడు కన్నుల కట్టినట్టు చూపించారు.శ్రీకృష్ణ పూజ అనంతరం మోహన్ పంతులుగారు విద్యార్థులకు శ్రీకృష్ణుని చిలిపి చేష్టలను వివరించారు. శ్రావణమాసంలో లభించే పండ్లు,శొంఠి బెల్లం కలిపిన వెన్న మీగడ మీగడ వంటి రుచికరమైన పదార్థాలు వంటకాలు స్వామివారికి నైవేద్యంగా పెట్టారు. శ్రీకృష్ణుడి విగ్రహాన్ని అందంగా అలంకరించి ఊయలలో పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు శ్రావ్యమైన కీర్తనలు పాడారు. చిన్నారి విద్యార్థిని విద్యార్థులు గోపిక మరియు శ్రీకృష్ణ వేషాదరణలో వచ్చి చూపరులను ఆకట్టుకున్నారు. అలాగే శ్రీకృష్ణ గోపికలచే ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి,వాసవి హెడ్మాస్టర్ సురేష్ మౌనిక మీన సౌమ్య,శ్రీనివాస్, జయప్రకాష్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## మార్కండేయనగర్ లో ఘనంగా 'ఉట్టి' కార్యక్రమం..



**రాజేంద్రనగర్,ఆగస్టు16(సూర్యరేఖ)** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఘనంగా నిర్వహించారు.చిన్నారులు చిన్ని కృష్ణుడు,గోపికల వేశాధరణలతో ఆకట్టుకున్నారు.శనివారం కాటేదాన్ లక్ష్మీగూడ, మైలార్ దేవ్ పల్లి,రాజేంద్రనగర్,అత్తాపూర్,ఉప్పర్ పల్లి, భావానికాలిని,తదితర ప్రాంతాల్లో శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు చేశారు.మార్కండేయ నగర్ లో నవోధయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీవీరాంజనేయస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు గద్దె క్రిష్ణ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని ఆయన బస్తీ కమిటీ అధ్యక్షుడు విడెం రమేష్,యూత్ కమిటీ అధ్యక్షుడు కోట పవన్ కుమార్ తదితరులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వసుదైక కుటుంబం సంస్కృతి,సంప్రదాలయు ఉట్టిపడే విధంగా ప్రత్యేక వేశాధరణతో అక్కడి చేరుకున్న చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటశ్యామ్ కుమార్, ప్రతినిధులు శిరం దాసు నరేందర్,వర్కాల చందు, యూత్ ప్రతినిధులు బండి మధుగౌడ్ ఉడుత సురేష్,భానుచందర్,యాదగిరి భాస్కర్,బాత్కు అజయ్ యాదవ్ శిరం దాసు ప్రభాకర్,లింగం,నరేష్, గంట వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


## వరద ప్రభావిత ప్రాంత ప్రజలు కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వండి..

**అందుబాటులో వివిధ శాఖల అధికారులు..**
**వరద,వర్షం ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..**
**కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను శనివారం పరిశీలించిన కలెక్టర్..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**కొల్చారం,ఆగస్టు16(సూర్యరేఖ)**మెదక్ కలెక్టరేట్,జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ముందుగా కంట్రోల్ రూమ్ లో ఏర్పాటుచేసిన రిజిస్టర్ ని పరిశీలిస్తూ ప్రజల సమస్యలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినవి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వర్షాలు,వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తున్నారని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని,వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారని చెప్పారు.24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాలలో లోలెవెల్ కాజ్ వేల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ,పోలీస్, విద్యుత్,వ్యవసాయ,హెల్త్, పి.ఆర్,మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులు కంట్రోల్ రూంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు వర్షాభావ పరిస్థితిని అంచనా వేసుకుంటూ ఎక్కడైతే అత్యధిక వర్షపాత నమోదయిందో ఆయా ఏరియా ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్టు తెలిపారు.ప్రజలు వర్షాభావ పరిస్థితుల్లో దృశ్య వారికి కలిగిన అసౌకర్యాన్ని కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇస్తున్నారని చెప్పారు.

## మీరు బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకుంటున్నారా? ముందు ఇవి తెలుసుకోండి!




టారిఫ్ పెంపు తర్వాత చాలా మంది కస్టమర్లు BSNLకి మారారు. కంపెనీ కూడా దీనిని పరిగణనలోకి తీసుకుంటుంది. మరిన్ని సేవలను ప్రవేశపెడుతోంది. బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు తన వినియోగదారులకు 4 సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు 5జీ సేవలపై పని చేస్తోంది. సేవలను పర్యవేక్షించడానికి ప్రభుత్వం పనితీరు మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసిందని కేంద్ర సమాచార, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా గతంలోనే తెలిపారు. అయితే మీరు బీఎస్ఎన్ఎల్‌కి మారుతున్నట్లయితే ఏయే ప్రాంతంలో నెట్‌వర్క్ మెరుగ్గా ఉందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీ ప్రాంతంలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఉందా లేదా అనేది ముందు తెలుసుకోవాలి. సెల్‌ఫోన్ హ్యాండ్‌సెట్‌లో ఇతర ఫోన్‌ల నుండి సిగ్నల్‌లను పంపడానికి, స్వీకరించడానికి రేడియో ట్రాన్స్‌మిటర్, రిసీవర్ ఉంటాయి. ఈ సిగ్నల్‌లు తక్కువ శక్తితో ఉంటాయి. అలాగే తక్కువ దూరం మాత్రమే ప్రయాణించగలవు, సెల్ ఫోన్‌లు సమీప బేస్ స్టేషన్‌తో కమ్యూనికేట్ చేయడానికి వీలు కల్పిస్తాయి. దీనిని "సెల్" అని కూడా పిలుస్తారు. బేస్ స్టేషన్ బహుళ సెల్ ఫోన్‌ల నుండి సిగ్నల్‌లను రూట్ చేస్తుంది. బేస్ స్టేషన్ల మధ్య కాల్‌లను బదిలీ చేస్తుంది. సెల్‌ఫోన్ కాల్స్ చేయడానికి అది మొబైల్ ఫోన్ బేస్ స్టేషన్‌కు స్పష్టమైన, నాణ్యమైన, అంతరాయం లేని రేడియో సిగ్నల్‌ను కలిగి ఉండాలి.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముఖ్య నేతలతో మంత్రులు సమావేశం



**హైదరాబాద్:** ఈ సమావేశంలో పాల్గొన్న అజారుద్దీన్, కార్పోరేషన్ చైర్మన్ లు అనిల్ ఈరవర్తి, జంగా రాఘవ రెడ్డి,రాయల్ నాగేశ్వర రావు,గుత్తా అమిత్ రెడ్డి, కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి , బూత్ ఇన్చార్జి లు, ఇతర ముఖ్య నేతలు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్య కారణాల వల్ల వచ్చింది.జూబ్లీహిల్స్ లో చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలిగతంలో ఈ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందిఅధికారంలో ఉన్న పార్టీగా జూబ్లీహిల్స్ గెలిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందికొత్త రేషన్ కార్డులు అందిస్తున్నాం. ఎన్నిక వచ్చిందని జూబ్లీహిల్స్ కే రేషన్ కార్డులు పరిమితం కాలేదు.. రాష్ట్రం మొత్తం రేషన్ కార్డులు అందిస్తున్నాంసన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.హైదరాబాద్ లో రోడ్లు, డ్రైనేజీ,శానిటేషన్ వ్యవస్థ అభివృద్ధి చేస్తున్నాంహైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపే విధంగా అభివృద్ధి చేస్తున్నాం.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో కృష్ణా, గోదావరి జలాలు తప్ప అదనంగా ఒక చుక్క నీరు కూడా తేలేదుహైదరాబాద్ మౌలిక సదుపాయాలు కల్పించడం లో గత ప్రభుత్వం విఫలం అయింది.నడుస్తున్న బండి కి మరింత మద్దతు ఇచ్చి ..హైదరాబాద్ అభివృద్ధి మరింత జరగాలి నగరంలో ఎక్కడ చూసినా జూబ్లీహిల్స్ గెలుస్తుంది అని వినబడాలి.హైదరాబాద్ మరింత అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలి ఈ ఉప ఎన్నిక జూబ్లీహిల్స్ సమస్యల పరిష్కారానికి ఉపయోగించు కోవాలి. జూబ్లీహిల్స్ రూపు రేఖలు మార్చుకోవాలిఎక్కడికి వెల్లి నా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుస్తుంది అనే మాట తీసుకోవాలి.

# వర్షపు నీరు నిల్వకుండా చూడాలి

**రానున్న 2 రోజులు అప్రమత్తంగా ఉండాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**నగరంలో పలు ప్రాం తాలు పరిశీలన**



**కరీంనగర్ :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లపై, ఖాళీ స్థలాల వద్ద వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల సూచన నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. వరద నీరు నిలిచే అవకాశం ఉన్న జిల్లాకేంద్రంలోని కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను శనివారం నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఎఫ్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. గౌతమినగర్ లో డ్రైనేజీ లేక రోడ్డుపై, ఖాళీ స్థలాల్లో వరద చేరుతుంది. దీంతో భూముల యజమానులు అభ్యంతరం తెలుపగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షాల వేళ నిత్యం అప్రమత్తంగా ఉంటూ. నాలాలు శుభ్రం చేసి రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. మునిసిపల్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్న రెండు రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమన్వయంతో వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, డీఆర్ఎఫ్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# డోస్ పెంచిన కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి



**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశం హాట్ టాపిక్‌గా మారింది. మంత్రివర్గ విస్తరణలో ఆయనకు నిరాశ ఎదురవడంతో అప్పటి నుంచి సీఎం రేవంత్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. నిత్యం విమర్శలు చేస్తూ పొలిటికల్ హీట్ పెంచుతున్నారు. అటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం అధిష్ఠానం కోమటిరెడ్డికి మంత్రి పదవి ఇస్తామన్నది నిజమేనని చెప్పడం గమనార్హం. అయితే అధిష్ఠానం ఇచ్చిన హామీతో పాటు తన పనితనాన్ని చూసి మంత్రి పదవి ఇవ్వాలని కోమటిరెడ్డి చెబుతున్నారు. అన్నదమ్ముళ్లకు ఇద్దరికీ మంత్రి పదవి ఇస్తే ఏమవుతుందని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో మరోసారి కోమటిరెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. పైసలు, నిధులు అన్నీ మీకేనా అంటూ రేవంత్ రెడ్డిని నిలదీశారు.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలో జరిగిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహావిష్కరణ సభలో కోమటిరెడ్డి పాల్గొన్నారు. గత 20 నెలలుగా మునుగోడు నియోజకవర్గంలో రోడ్లు, భవనాల నిర్మాణాల కోసం ఒక్క రూపాయి కూడా నిధులు రాలేదని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. మంత్రిని వందసార్లు కలిసినా ఫలితం లేకపోయిందని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించక తప్పదన్నారు. “పదవులు మీరే తీసుకుంటున్నారు.. నిధులు కూడా మీరే తీసుకుంటున్నారని అడగాలా వద్దా?” అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. తాను ముఖ్యమంత్రిని కానీ, పార్టీని కానీ విమర్శించడం లేదని, మునుగోడు నియోజకవర్గానికి నిధులు రావడం లేదనే ఆవేదనతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోనే ఆయన పై వ్యాఖ్యలు చేశారు. “వలిగొండ–చౌటుప్పల్ రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపో యాయి. ఎందుకంటే కాంట్రాక్టర్లకు బిల్లులు రావడం లేదు. ఆ బిల్లులు ముఖ్యమంత్రి ఆదేశిస్తేనే వస్తాయి. అందుకే నేను ముఖ్యమంత్రిని ఉద్దేశించి పదవులు మీకే.. పైసలూ మీకేనా? అని అడిగాను” అని రాజగోపాల్ రెడ్డి వివరించారు మంత్రి పదవి ఇవ్వడమనేది అధిష్ఠానం నిర్ణయమని రాజగోపాల్ రెడ్డి అన్నారు. పదవి రావలసి ఉంటే ఎవరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. ఒకవేళ తనకు మంత్రి పదవి వస్తే మునుగోడు ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి నాయకులను ఎన్నుకోవాలని, ఎందుకంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కోసం వారితో కలిసి తాను పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## రేవంత్ ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదు

గత కొన్ని నెలలుగా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను ఎందుకు అలాంటి కామెంట్స్ చేస్తున్నారో చెప్పుకొచ్చారు. తన నియోజకవర్గానికి కావాల్సిన నిధులు విడుదలలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. నిధులు లేక, పదవులు లేక ఏ చేయడానికి ఎమ్మెల్యేగా ఉన్నామంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్లగిరిలో వల్లభ్‌భాయి పటేల్ విగ్రహావిష్కరణ సలో పాల్గొని రేవంత్ రెడ్డి డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. వలిగొండ– చౌటుప్పల్ రోడ్డు నిర్మాణ బిల్లు రావడం లేదని అందుకే కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదని ఆరోపించారు. దీనిపై మంత్రిని అడిగితే తన చేతుల్లో ఏమీ లేదని అంతా ముఖ్యమంత్రి చేతుల్లో ఉన్నట్టు చెబుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీని కానీ ప్రభుత్వాన్ని కానీ విమర్శించం లేదని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రోడ్లకు, బిల్డింగ్‌లకు నిధులు రావడం లేదని చెప్పుకొచ్చారు. ఎన్నిసార్లు మంత్రులను కలిసినా ప్రయోజనం లేదని వాపోయారు. ముఖ్యమంత్రి వద్ద మొరెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపించారు. నిధులు ఇవ్వడం లేదని పదవులూ ఇవ్వడం లేదని అన్నారు. అందుకే ప్రజల తరపున ప్రశ్నించాల్సి వస్తోందని వాపోయారు. అలాంటి టైంలో పదవులు, పైసల గురించి అడగాలా వద్దా అని నిలదీశారు. పదవులు గురించి అధినాయకత్వం చూసుకుంటుందని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వచ్చినప్పుడు అది కచ్చితంగా వస్తుందని ఎవరు ఆపినా ఆగదని అన్నారు. చేసిన పనులకు మాత్రం కచ్చితంగా డబ్బులు రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలని అన్నారు. అందుకే అడుగుతున్నానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం మంచి నాయకులను ఎన్నుకోవాలని అప్పుడే నిధుల కోసం కొట్లాడేందుకు వీలు కలుగుతుందని అన్నారు.తనకు మంత్రి పదవి రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డుపడుతున్నారనే కోపంతో ఉన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఈ మధ్య కాలంలో వ్యతిరేక గళం వినిపిస్తున్నారు. నేరుగా ముఖ్యమంత్రిని టార్గెట్ చేస్తున్నారు. పది పదిహేనేళ్లు తానే ముఖ్యమంత్రిని అని చెప్పుకున్న రేవంత్‌రెడ్డిని తప్పుపట్టారు. అక్కడి నుంచి మొదలైన ఈయన విమర్శలు ఇంకా కొనసాగుతున్నాయి. దీనిపై క్రమశిక్షణ సంఘానికి పలువురు ఫిర్యాదు చేశారు. ఆయనతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కూడా ప్రయత్నిస్తున్నట్టు మల్లు రవి ఈ మధ్య కాలంలో ప్రకటించారు. ఇంత జరుగుతున్నా తగ్గేదేలే అన్నట్టు రాజగోపాల్ రెడ్డి విమర్శలు కంటిన్యూ చేస్తున్నారు. ఇప్పుడు నేరుగా సీఎంను టార్గెట్ చేస్తున్న రాజగోపాల్ రెడ్డిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనే చర్చ కాంగ్రెస్‌లో నడుస్తోంది.

## ఆ కోర్సులకు అనుమతి లేదు

**హైదరాబాద్ :** ఉన్నత విద్యా సంస్థలు అందించే పలు కోర్సులు రద్దు చేయాలని కోరుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆరోగ్య సంరక్షణ, నేషనల్ కమిషన్ ఫర్ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్స్ యాక్ట్ 2021 కిందికి వచ్చే కోర్సులను ఓపెన్, ఆన్‌లైన్, డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో బోధించడం ఇకపై పూర్తిగా నిలిపివేయాలని కాలేజీలు, యూనివర్సిటీలను ఆదేశించింది. ఓపెన్, ఆన్‌లైన్ పద్ధతుల్లో ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించరాదని స్పష్టం చేసింది.జులై–ఆగస్టు 2025 విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సులపై నిషేధం వర్తిస్తుందని పేర్కొంది. జూలై 23, 2025న జరిగిన జఉఆ 592వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోగా.. ఏప్రిల్ 22న జరిగిన 24వ దూర విద్య బ్యూరో వర్కింగ్ గ్రూప్ సమావేశం సిఫార్సులను అందించింది. తాజాగా దీనిపై ప్రకటన వెలువరించింది. ఈ ఆదేశాల మేరకు 2025–26 విద్యా సంవత్సరం నుంచి ఏ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ాఆఒ, ఆన్‌లైన్ మోడ్‌లో ప్రవేశాలు కల్పించడానికి అనుమతించబడవని పేర్కొంది.ఈ నిషేధం సైకాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సైన్స్, బయోటెక్నాలజీ, క్లినికల్ న్యూట్రిషన్, డైటెటిక్స్ వంటి స్పెషలైజేషన్లకు వర్తిస్తుంది. అలాగే సైకాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్ అండ్ న్యూట్రిషియన్ సైన్స్, బయో టెక్నాలజీ, క్లినికల్ న్యూట్రిషన్, డైటెటిక్స్ సహా ఆరోగ్య సంరక్షణ కోర్సులన్నింటిపై నిషేధం కొనసాగుతుందని యూజీసీ తెలిపింది. ఇంగ్లీష్, హిందీ, పంజాబీ, ఆర్థిక శాస్త్రం, చరిత్ర, గణితం, ప్రజా పరిపాలన, తత్వశాస్త్రం, రాజకీయ శాస్త్రం, గణాంకాలు, మానవ హక్కులు ? విధులు, సంస్కృతం, మనస్తత్వశాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సామాజిక శాస్త్రం, మహిళా అధ్యయనాలు వంటి అంశాలలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ వంటి బహుళ స్పెషలైజేషన్లను యథాతథంగా అందిస్తామని, కేవలం ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన స్పెషలైజేషన్ కోర్సులను మాత్రమే ఉపసంహరించుకుంటున్నట్లు యూజీసీ స్పష్టం చేసింది.

## కూకట్ పల్లి నాలాను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు ఐడిఎల్ లేక్ వే వద్ద ఉన్న నాలాను పరిశీలించారు. గత ప్రభుత్వ హాయంలో కేటీఆర్ ఔఊఆః కింద 100 కోట్ల నిధులు కేటాయించగా సున్నం చెరువు నుండి మైసమ్మ చెరువు వరకు, కాముని చెరువు నుండి ముళ్లకత్వ చెరువు వరకు, రంగదాముని చెరువు వరకు నాలా వాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించిన పనులు ప్రారంభించకుండా అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్లు ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. హైడ్రా అధికారులు కూల్చిపోవడం తప్ప ఆపై వచ్చే సమస్యలకు పరిష్కారం చూపడం లేదని వాపోయారు.. గత ప్రభుత్వంలో కట్టిన రిటర్నింగ్ వాల్స్ వల్లనే ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నామని లేకపోతే ఇంకా అనర్థాలు ఎక్కువగా ఉండేవని అన్నారు. వర్షాలు వచ్చినప్పుడు హడావుడి చేసే అధికారులు కాస్త ముందుచూపుతో స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి సమస్యలు రాకుండా చూస్తే ఇలాంటి పరిస్థితి ఉండదని తెలిపారు.

## మానవాళికి శ్రీకృష్ణతత్వం మార్గదర్శకం

**డాక్టర్ కెవి రమణ చారి**

**హైదరాబాద్ :** పరమాత్మగా కీర్తింపబడే శ్రీకృష్ణుడు మూర్తి అని శ్రీకృష్ణుడు మానవాళికి భవద్గీతను ప్రసాదించిన ప్రేమ మూర్తి అని శ్రీకృష్ణతత్వం అందరికీ మార్గదర్శకం అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణ చారి అన్నారు త్రిమూర్తుల గౌరీ శంకరు కుటుంబీకులు నెలకొల్పిన చిక్కడపల్లి శ్రీకృష్ణ మందిరంలో మూడు రోజుల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను డాక్టర్ కె.వి రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు.అనంతరం పూజలు చేసి భోపాలుడికి కంకర్యాలు సమర్పించారు ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ ప్రతి ఏటా త్రిమూర్తుల గౌరీ శంకరం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ధార్మిక రీతిలో సంగీత కృత్య ప్రసంగా కార్యక్రమాలతో తరిస్తూ కొనసాగిస్తూ ఉన్నారని అభినందించారు అలాగే శ్రీకృష్ణ మందిరం మరింత విశాలంగా సౌకర్యంగా ఉండేందుకు తగు సూచనలు చేసి గౌరీ దంపతులను గౌరీ శంకర్ దంపతులను ఆశీర్వదించారు ఉత్సవాలలో ముఖ్యంగా జయ వెంకటేష్ బృందం చే వేదపట్టణం సూర్య కుమార్ బృందం కి విష్ణు లలిత సహస్ర పారాయణం జరిగాయి గీతారెడ్డి శ్రీ సంయుక్త బృందం చే భక్తి సంగీత ప్రజ్ఞ కళా సమితి వారికి మల్లాది విజయలక్ష్మి బృందం భజన కీర్తనలు జరిగాయి అతిథులుగా చేసిన రమణాచారి కె.వి.కృష్ణకుమారి కమలాకర భారతి లతో పాటు ఎలాకాలను కృష్ణ మందిరం రక్షణ ధర్మకర్తలు త్రిమూర్తుల గౌరీ శంకర్ దంపతులు ఘనంగా సత్కరించి ప్రసాద వితరణ కావించారు

## నాగాలాండ్ గవర్నర్ శ్రీ లా గణేషన్ మరణం పార్టీ కి తీరని లోటు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు**

**హైదరాబాద్ :** నాగాలాండ్ గవర్నర్ శ్రీ లా గణేషన్ మరణం పార్టీ కి తీరని లోటు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు పేర్కొన్నారు.. శ్రీ లా గణేషన్ అనారోగ్యంతో మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందనన్నారు.వారు భారతీయ జనతా పార్టీ లో అనేక బాధ్యతలు నిర్వహించారు. రాజ్యసభ సభ్యులుగా, తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా, భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో అనేక బాధ్యతలను నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర పార్టీ ఇన్చార్జిగా వ్యవహరించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి. జాతీయ భావం తో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో సేవలందించినారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు వారితో కలిసి పార్టీ అభ్యున్నతికి పనిచేశారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ ఉత్సాహాన్ని కల్పించేవారు. తన జీవితకాలం పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి. శ్రీ లా గణేషన్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తన సంతాప సందేశం లో పేర్కొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీకి సిఫారసు

**హైదరాబాద్ :** తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని మునుగోడు నియోజక వర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలియజేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో త్వరలో స్పష్టత వస్తుందని, మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## శ్రీరామసాగర్‌కి జలకళ.. భారీగా వచ్చి చేరిన వరద నీరు

**ప్రాజక్ట్‌లోకి 89,466 వేల క్యూసెక్కుల వరదనీరు**

**మెండోరా :** ఉత్తర తెలంగాణ వరప్రదాయనిగా పేరుగాంచిన శ్రీ రామసాగర్ ప్రాజెక్టు ఎగువన గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్ర బాబ్లీ, విష్ణుపురి, మాలేగావ్ ప్రాజెక్టుల నుండి ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి 89,466 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.501 టిఎంసిలు ఉండగా శనివారం మధ్యాహ్నం వరకు 1082.30 అడుగులు 51.659 టిఎంసిలుగా ఉందని ప్రాజెక్టు ఎ.ఇ.ఇ.రవి తెలిపారు. ప్రధాన కాలువ కాకతీయ ద్వారా 4,625 వేల క్యూసెక్కులు, మంచి నీటి అవసరాలకు మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కులు, అలీ సాగర్ ఎత్తిపోతల పథకానికి 180 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు.గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1081.10 అడుగులు 48.071 టిఎంసిలుగా ఉందని.. జూన్ 1 నుండి ఇప్పటివరకు 46.930 టిఎంసిల నీరు వచ్చి చేరిందని వివరించారు. జూన్ 1 నుండి ఇప్పటివరకు 8.937 టిఎంసీ ల నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు.కాగా గోదావరి నది దిగువ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.గోదావరి నదిలో భారీగా వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి నదీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.చక్రపాణి తెలిపారు.

## స్నేహం పేరుతో నమ్మించి ఓ యువతిపై పది మంది సామూహిక అత్యాచారం

**జనగాం :** స్నేహం పేరుతో నమ్మించి ఓ యువతిపై పది మంది సామూహిక అత్యాచారం చేశారు. నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటన జనగామ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?జనగామ జిల్లాకు చెంది మోహమ్మద్ ఒవైసి, ముత్యాల పవన్ కుమార్, బౌద్ధుల శివ కుమార్, నూకల రవి, జెట్టి సంజయ్, ఎమ్.డి. అబ్దుల్ ఖయూం, పుస్తకాల సాయి తేజ, ముట్టాడి సుమంత్ రెడ్డి, గుండ సాయి చరణ్ రెడ్డి, ఒరుగంటి సాయి రామ్ అనే యువకులు ఓ యువతితో పరిచయం పెంచుకున్నారు.స్నేహం పేరుతో యువతిని జనగా–సూర్యాపేట రోడ్డులోని టీ వరల్డ్ లో ఓ రూమ్‌కు తీసుకెళ్లారు. అనంతరం ఆ యువతిపై పది మంది సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితులలో ఒకడు యువతిని గోవాకు తీసుకెళ్లి ఆమెపై పలుమార్లు అత్యాచారం చేశాడు.



# ఓటీటీలో సంచలనం సృష్టిస్తోన్న అనిల్ గీలా మోతెవరి లవ్ స్టోరీ

భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా %గజుజు%5 దూసుకుపోతోంది. బ్లాక్‌బస్టర్ ఒరిజినల్ సిరీస్‌లను, సూపర్‌హిట్ సినిమాలను అన్ని భాషల్లో అందిస్తూ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. సౌత్, నార్త్ మార్కెట్లలో %గజుజు%5 ప్రస్తుతం దుమ్ములేపేస్తోంది. ఇక %గజుజు%5 నిరంతరం ప్రాంతీయ భాషల్లో, ప్రాంతీయ కంటెంట్‌కు ప్రాధాన్యత ఇస్తూ.. తెలుగు, తమిళం, కన్నడ, మరాఠీ, గుజరాతీ, బంగ్లా, ఒడియా, భోజ్‌పురి, పంజాబీలలో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంది. ఈ క్రమంలోనే జీ5 తెలుగు ఇటీవల 'మోతెవరి లవ్ స్టోరీ' అంటూ ఓ అందమైన గ్రామీణ ప్రేమ కథను ఆడియెన్స్‌కు అందించింది. అనిల్ గీలా, వర్షిణిన ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన ఈ సిరీస్ ఆగస్ట్ 8న ప్రీమియర్ అయి.. అద్భుతమైన స్పందనను దక్కించుకుంది. కేవలం మూడు రోజుల్లోనే 4 లక్షలకు పైగా వ్యూయర్స్ ఈ సిరీస్‌ను వీక్షించారు. దీంతో రీజనల్ కంటెంట్ విభాగంలో 'మోతెవరి లవ్ స్టోరీ' సరి కొత్త బెంచ్ మార్క్‌ను సెట్ చేసినట్టు అయింది. ఈ కంటెంట్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి జీ5 తెలుగు ఇప్పుడు 99కి ప్రత్యేక నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్‌తో వీక్షకులు డాల్బీ అట్మాస్ ఆడియోతో నాణ్యతలో తెలుగు కంటెంట్‌ను 30 రోజుల పాటు ఆస్వాదించవచ్చు, ఈ ప్లాన్ ప్రకారం గరిష్టంగా రెండు పరికరాల్లో యాక్సెస్ చేసుకోవచ్చు. ప్రాంతీయ వినోదం పట్ల తన నిబద్ధతను విస్తరించుకుంటూ  హిందీంపంజాబీంభోజ్‌పురి, తమిళం, కన్నడ, మలయాళం, మరాఠీంగుజరాతీ, బంగ్లాంఒడియాతో సహా ఇతర భాషలకు కూడా ఇలాంటి ?99 నెలవారీ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది.

# సోషల్ మీడియాను షేక్ చేస్తున్న నికితా దత్త..



# రశ్మిక మూవీలో నోరా, మలైకా




నేషనల్ క్రష్ రశ్మిక మందన్న బాలీవుడ్‌లో ఫుల్ స్వాగ్‌తో రచ్చ చేస్తోంది. ప్రెజెంట్ అక్కడంతా అమ్మడి హవానే కనిపిస్తోంది. క్రేజీ ప్రాజెక్టులను చేతిలో పెట్టుకున్న ఈ చిన్నది .. ప్రస్తుతం తమా సినిమాలో నటిస్తోంది. ఆయుష్మాన్ ఖురానా  హీరోగా చేస్తున్నాడు. బీటౌన్ లో సెన్సేషన్ క్రియేట్ చేసిన 'స్త్రీ యూనివర్స్'లో భాగంగా వస్తున్న ఈ సినిమా చుట్టూ మంచి బజ్ నడుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటకు వచ్చింది. రశ్మిక కీ రోల్ చేస్తుండటంతో ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. అయితే ఇప్పుడు ఇందులో మరో ఇద్దరు ముద్దుగుమ్మలు కూడా పాలుపంచుకోబోతున్నట్టుగా తెలుస్తోంది. బీ టౌన్ ఇంటర్నల్ సోర్స్ ప్రకారం ... ఈ చిత్రంలో మలైకా అరోరా నోరా ఫతేహి స్పెషల్ డాన్స్ నంబర్లలో మెరవనున్నట్టుగా తెలుస్తోంది. 'తమా' సినిమాలో మలైకా, నోరా ఇద్దరూ రెండు ఎనర్జిటిక్ డాన్స్ నంబర్లలో కనిపించనున్నారట. మలైకాతో కొన్ని నెలల క్రితం హై-వోల్టేజ్ సాంగ్ షూట్ చేయగా.., నోరా ఈ వారంలో తన సాంగ్‌ని కంప్లీట్ చేసిందని తెలుస్తోంది. మలైకా సాంగ్ సినిమాలో కీలక సన్నివేశంలో వస్తుందని, నోరా సాంగ్ మూవీ ఎండ్‌లో ప్రమోషనల్ ట్రాక్‌గా ఉంటుందని అంటున్నారు. ఈ సినిమా ఈ దీపావళి సీజన్‌లో రిలీజ్ కానుంది.'తమా'లో రష్మిక క్యారెక్టర్ గురించి ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. 'స్త్రీ యూనివర్స్' ఫ్యాన్స్‌కి ఈ మూవీ మరో బ్లాక్‌బస్టర్ ట్రీట్ ఇవ్వనుందని అంటున్నారు. ఇదిలా ఉంటే రశ్మిక నటించిన 'పుష్ప ది రైజ్' లో సమంత, 'పుష్ప ది రూల్' లో శ్రీలీల స్పెషల్ సాంగ్స్ తో ఊపేశారు. తమ గ్లామర్ తో పాన్ ఇండియాను షేక్ చేశారు బ్యూటీస్. ఇప్పుడు రశ్మిక నటిస్తున్న 'తమా' మూవీ లో ఈ హాట్ బ్యూటీలు చేస్తున్న పాటలు ట్రెండ్ అవుతుందని అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో!




## బాక్సాఫీస్ వద్ద రికార్డ్స్ తిరగరాసిన కూలీ..

# రజినీ వసూళ్ల సునామీ..

సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన సినిమా కూలీ. భారీ అంచనాల మధ్య ఆగస్ట్ 14న విడుదలైన ఈ సినిమాకు మొదటి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది. మాస్ యాక్షన్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున విలన్ పాత్రలో నటించగా.. అమీర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ కీలకపాత్రలు పోషించారు. ఇక ఈ చిత్రానికి మరో హైలెట్ అనిరుధ్ మ్యూజిక్. ఎప్పటిలాగే తలైవా ఇమేజ్, క్రేజ్ కు తగినట్లుగా బీజీఎంతో దుమ్మురేపాడు. 74 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోలకు ధీటుగా ఫిట్నెస్ తో వెండితెరపై మ్యాజిక్ చేస్తున్నారు రజినీ. ఇక ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద మంచి రెస్పాన్స్ వస్తుంది. మొదటి రోజే ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్ లో చేరింది. నివేదికల ప్రకారం ఈ సినిమా స్వాతంత్ర్య దినోత్సవం రోజున అంటే విడుదలైన రెండు రోజు రూ.53.5 కోట్లకు పైగా వసూలు రాబట్టింది. ఈ ఏడాది అత్యధిక వసూళ్లు రాబట్టిన రెండో సినిమాగా కూలీ చిత్రం నిలిచింది. కూలీ సినిమా ప్రపంచవ్యాప్తంగా రెండో రోజు రూ.86 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఇందులో ఇండియా నుంచే రూ.55 కోట్ల వరకు తెలుగు, తమిళం, హిందీ భాషల నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. మొత్తానికి రెండు రోజుల్లోనే కూలీ సినిమా 200 మార్క్ క్రాస్ చేసింది. ఇదిలా ఉంటే.. శనివారం సాయంత్రం 4 గంటల సమయానికి కూలీ దేశీయ బాక్సాఫీస్ వద్ద రూ.15.9 కోట్లు సంపాదించినట్లు సమాచారం. ఇందులో పూజా హెగ్డే మోనికా అంటూ స్పెషల్ సాంగ్ తో రచ్చ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో సౌబిన్ సాహిర్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి. ఈ సినిమాలో నాగ్ మొదటిసారి విలన్ పాత్రలో అదరగొట్టేశారు.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,